
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వార్తలు

శుక్రవారం 9 ఫిబ్రవరి 2024





తన ఇద్దరు కుమార్తెలతో కలిసి సీఎం జగన్ సమక్షంలో వైసీపీలో చేరిన ఆదిశంకర కాలేజీ చైర్మన్ పెంచలయ్య, సీఎం పక్కన కందుకూరు ఎమ్మెల్యే మహీధరరెడ్డి

అన్వేషించి.. చివరికి!

- ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డికి వైసీపీ షాక్
- కందుకూరు టికెట్ బీసీకే
- జగన్‌ను కలిసిన 'ఆదిశంకర' విద్యాసంస్థల చైర్మన్ పెంచలయ్య, ఆయన కుమార్తెలు
- వీరిలో ఒక్కరికి టికెట్ అని చెప్పిన సీఎం

కందుకూరు : కందుకూరు రాజకీయం శరవేగంగా మారుతోంది. ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డికి వైసీపీ అధిష్ఠానం షాక్ ఇచ్చింది. కందుకూరు టికెట్‌ను యాదవ సామాజికవర్గానికి ఇవ్వనున్నట్లు 20 రోజుల క్రితమే మహీధర రెడ్డికి సూచనప్రాయంగా సమాచారం ఇచ్చారు. వైసీపీ బీసీ విభాగంలో బాధ్యుడిగా ఉన్న బొట్ల రామారావు, కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, కందుకూరుకు చెందిన గ్రానైట్ వ్యాపారి అప్పనబోయిన నరసింహం తదితరుల పేర్లు పరిశీలించిన విషయం తెలిసిందే. అయితే మహీధరరెడ్డిని కాదని విజ యం సాధించటం అసాధ్యమన్న ఆలోచనతో కందుకూరు బరిలో నిలిచేందుకు బుర్రా వెనుకాడటం, మిగిలిన ఇద్దరు ఆర్థికంగా సరితూగలేరని నిర్ధారణకు వచ్చిన వైసీపీ అధిష్ఠానం బలమైన అభ్యర్థి కోసం అన్వేషణ ప్రారంభించింది. ఈ క్రమంలో యాదవ సామాజికవర్గం నుంచి బలమైన అభ్యర్థి దొరకనందున తిరిగి మహీధరరెడ్డికే టికెట్ ఇవ్వనున్నట్లు కూడా వార్తలు వచ్చాయి. అయితే అనూహ్యంగా గురువారం తిరుపతి జిల్లా గూడూరులోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ వి.పెంచలయ్య కుటుంబ సభ్యులను పిలిపించుకున్న జగన్ వారిని ఎమ్మెల్యే మహీధరరెడ్డి సమక్షంలోనే పార్టీలో చేర్చుకోవటం, వారే అభ్యర్థని చెప్పడం విశేషం. కాగా, కందుకూరు కోసం పెంచలయ్య కుటుంబాన్ని రంగంలోకి తీసుకురావటంలో నెల్లూరు నగర అనిల్‌కుమార్ యాదవ్ కీలకపాత్ర పోషించినట్లు తెలిసింది. జరుగుతున్న పరిణామాల పట్ల కొంత అవగాహన, సంసిద్ధతతో ఉన్న ఎమ్మెల్యే మహీధరరెడ్డి ఈ పరిణామం పట్ల పెద్దగా ఆశ్చర్యానికి గురికానప్పటికీ తనదైన శైలిలో సీఎంకు సమాధానం చెప్పి వచ్చేసినట్లు తెలిసింది. కందుకూరు నియోజకవర్గంలో బలమైన వర్గం, క్యాడర్‌తోపాటు అన్నివర్గాల ఆదరణ ఉన్న మహీధరరెడ్డి రాజకీయ అడుగులు ఈ కీలకసమయంలో ఎటువైపు పడతాయనేది వేచి చూడాల్సిందే.





పరిపాలనా భవనానికి తాళం వేస్తున్న దృశ్యం

పునరావాస గ్రామాల పెద్దలు, కాపులతో కలిసి పోర్టు పరిపాలనా కార్యాలయం వద్దకు వెళుతున్న ఎమ్మెల్యే మహీధరరెడ్డి

మహీధర్‌రెడ్డి

మండిపాటు!

- పోర్టు నిర్వాసితులకు మద్దతుగా ఆందోళన
- పరిపాలనా కార్యాలయానికి తాళం
- బాధితులు బయట ఆందోళన చేస్తుంటే లోపల కూర్చొంటారా!?
- పూర్తిస్థాయిలో న్యాయం చేయాల్సిందే
- అంతవరకు పనులు జరగనివ్వను : ఎమ్మెల్యే

గురువారం మధ్యాహ్నం
శాసనసభా ప్రాంగణం

తిరుపతి జిల్లా గూడూరులోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్ వి.పెంచలయ్య తన ఇద్దరు కుమార్తెలు వి.అరవింద, డాక్టరు వి.ఐశ్వర్యలతో కలిసి సీఎం వైఎస్.జగన్మోహన్ రెడ్డితో కలిశారు. వీరిని పార్టీలో చేర్చుకుంటున్నట్లు ప్రకటించిన జగన్ ఆ వెంటనే ఎమ్మెల్యే మహీధరరెడ్డిని పిలిపించుకుని పరిచయం చేశారు. 'అన్నా.. మీకు గతంలో చెప్పాను కదా అభ్యర్థి ఫైనలయ్యే ముందు మీకు మరలా చెబుతానని.. పెంచలయ్య ఇద్దరు కుమార్తెలలో ఒకరిని అభ్యర్థిగా పోటీకి పెట్టాలని నిర్ణయించాను. వారిద్దరిలో ఎవరు బెటర్ అనేది మీరు ఆలోచించి సూచన చేస్తే తదనుగుణంగానే నిర్ణయం తీసుకుంటాను. వారిని గెలిపించుకుని వచ్చే బాధ్యత తీసుకోండి. మీ భవిష్యత్తు నేను చూసుకుంటా'నని స్పష్టంగా చెప్పినట్లు తెలిసింది. దీంతో మహీధరరెడ్డి 'మళ్లీ ఆ ఆప్షన్ నాకెందుకు మీరే నిర్ణయించండి ఎవరైనా నాకు ఓకే." అని వ్యాఖ్యానించినట్లు తెలిసింది.

సాయంత్రం ఆరు గంటలు
రామాయపట్నం పోర్టు ప్రాంతం

అమరావతి నుంచి నేరుగా రామాయపట్నం పోర్టు నిర్మాణ ప్రాంతానికి వెళ్లి పునరావాస గ్రామాల ప్రజలతో కలిసి ఆందోళనకు దిగారు. పోర్టు నిర్వాసిత గ్రామాలైన కర్లపాలెం, ఆవులవారిపాలెం, మొండివారిపాలెం గ్రామస్థులతో కలిసి రామాయపట్నం పోర్టు పరిపాలనా కార్యాలయానికి వెళ్లారు. కార్యాలయంలో ఉన్న అధికారులు, సిబ్బందిని బయటకు పిలిపించి తాళం వేసేశారు. నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకు పోర్టు పనులను జరగనివ్వబోమని హూంకరించారు. బాధితులు బయట ఆందోళన చేస్తుంటే కనీసం పట్టించుకోకుండా మీరు లోపల కూర్చుని పనులు చేసుకుంటుంటారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.


• పోర్టు అధికారులపై ఆగ్రహం

పోర్టు అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ నిర్వాసితులకు పునరావాస ప్యాకేజి ఇవ్వడంలో ప్రభుత్వం, పోర్టు అథారిటీ తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. పునరావాస ప్యాకేజీ ప్రకటించిన మేరకు ఇవ్వాలని పలుదఫాలు పోర్టు అధికారులను కోరడంతో పాటు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా చలనం లేదని విమర్శించారు. ఈ సందర్భంగా పోర్టు నిర్మాణ కాంట్రాక్టరు ప్రతినిధులు తగు చర్యలు తీసుకుంటా మని మహీధరరెడ్డికి నచ్చజెప్పే ప్రయత్నం చేసినా బాధితులకు న్యాయం జరిగే వరకు పనులు జరగనివ్వబోమని స్పష్టం చేశారు. పునరావాస గ్రామాల ప్రజల డిమాండ్లకు అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. రాత్రి పొద్దుపోయేవరకు ఆందోళన కొనసాగింది.

\- కందుకూరు

రవాణా శాఖలో మొరాయిస్తున్న సర్వర్

- వారం రోజులుగా నిలిచిన సేవలు



నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట) ఫిబ్రవరి 8 : రవాణా శాఖలో సర్వర్ మొరాయిస్తుండటంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఏళ్ల తరబడి కార్డులు కోసం ప్రజలు ఎదురు చూస్తుంటే కొంతమందికి మాత్రమే ఇప్పటివరకు కార్డులు అందాయి. ఇక ప్రస్తుతం ఎల్ఎల్ఆర్, డ్రైవింగ్ లైసెన్స్‌లకు సంబంధించిన సర్వర్ రాష్ట్రవ్యాప్తంగా పనిచేయక పోవడంతో ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. డ్రైవింగ్ లైసెన్సులపై అవగాహన పెరగడంతో వాహనాలు కలిగిన ప్రతి ఒక్కరు లైసెన్సులు పొందేందుకు ముందుకు వస్తున్నారు. ఈ క్రమంలో ప్రతిరోజు జిల్లా వ్యాప్తంగా 100 ఎల్ఎల్ఆర్ టెస్టులు, 80కిపైగా డ్రైవింగ్ టెస్టులు రవాణా శాఖ కార్యాలయాల్లో జరుగుతున్నాయి. అయితే, ఆరు రోజులుగా ఈ టెస్టులకు సంబంధించిన సర్వర్ పూర్తిగా పనిచేయక పోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఎల్ఎల్ఆర్, డ్రైవింగ్ లైసెన్స్ కోసం ముందుగా ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకున్న వారు టెస్టుల కోసం కార్యాలయాలకు వస్తున్నారు. గంటల సమయం ఎదురు చూసినా సర్వర్ పనిచేయడం లేదని అధికారులు, సిబ్బంది చెప్పడంతో వెనుదిరుగుతున్నారు. సర్వర్ ఎప్పుడు పనిచేస్తుందో అన్న దానిపై అధికారులకూ స్పష్టత లేకపోవడంతో ప్రజలకు స్పష్టంగా సమాధానం చెప్పలేకున్నారు. ఈ వ్యవహారంపై డీటీసీ చందర్ మాట్లాడుతూ సర్వర్ డౌన్ కారణంగా తమ సిబ్బంది టెస్టులను నిర్వహించలేకపోతున్నట్లు చెప్పారు. పూర్తిస్థాయిలో సర్వర్ ఎప్పుడు వస్తుందో చెప్పలేమని అన్నారు.



రిజిస్ట్రేషన్లకూ తిప్పలు

వరికుంటపాడు : మండల పరిషత్ కార్యాలయంలో పడిగాపులు

'నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు' పథకంలో ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ కోసం లబ్ధిదారులు పడుతున్న కష్టాలు అన్నీ ఇన్నీ కావు. సచివాలయాల్లో సర్వర్ సరిగ్గా పని చేయకపోవడంతో గంటల కొద్దీ నిరీక్షించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. లబ్ధిదారులకుతోడు వీఆర్వో, పంచాయతీ కార్యదర్శులు సైతం రెండు, మూడు సార్లుగా బయోమెట్రిక్ వేయాల్సి వస్తుండటంతో రోజంతా వేచి ఉన్నా పట్టుమని పది మందికి కూడా రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టలేక పోతున్నారు. ఈ నేపథ్యంలో ఇతర పనుల వైపు దృష్టి పెట్టలేక పోతున్నామని ఉద్యోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వరికుంటపాడు, సీతారామపురం మండలాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. వ్యయప్రయాసలు కోర్చి సచివాలయాలకు వెళుతున్న మహిళలు అక్కడ సర్వర్ పని చేయకపోవడంతో వెనుదిరుగుతున్నారు.


\- వరికుంటపాడు/సీతరామాపురం



సీతారామపురం బిట్-1 సచివాలయంలో వేచి ఉన్న మహిళలు

జీతం ఎప్పుడొస్తుందో ?

- 9వ తేదీ వచ్చినా జమకాని నగదు
- ఉద్యోగుల్లో కొందరికే చెల్లింపు
- చేతిలో చిల్లిగవ్వ లేక పెన్షనర్ల అవస్థలు



నెల్లూరు (హరనాథపురం), ఫిబ్రవరి 8 : ప్రతి నెలా ఒకటోతేదీన పెన్షన్లు, జీతాలు వస్తాయని ఎదురు చూస్తున్న పెన్షనర్లు, ఉద్యోగులకు నిరాశే మిగులుతోంది. నెలంతా కష్టపడి పని చేసిన ఉద్యోగులకు జీతాలు అందని పరిస్థితి నెలకొంది. ఈ నెల 9వ తేదీ వచ్చినా చాలామంది ఉద్యోగులకు వేతనాలు జమకాలేదు. వివిధ రకాల రుణాలకు ఈఎంఐలు, పిల్లల చదువులు, ఇతరు ఫీజులు, వైద్య ఇతర ఖర్చులకు చేతిలో నగదు లేక అవస్థలు పడుతున్నారు. కొన్ని శాఖల్లో కొంతమంది ఉద్యోగులకు జీతాలు జమ అయితే, అదేశాఖలో ఇంకొందరికి జమ కావడం లేదు.

• 21,331 మంది పెన్షనర్లు

జిల్లాలో 21,331 మంది పెన్షనర్లు ఉండగా, వీరికి ప్రతినెలా రూ.99.5 కోట్ల పెన్షన్ చెల్లించాల్సి ఉంది. పదవీ విరమణ వయసు వరకు ప్రభుత్వానికి, ప్రజలకు సేవలందించిన వీరు ప్రస్తుతం వేతనాల కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. వృద్ధాప్యంలో వైద్యం, మందుల కోసం వీరికి ఎక్కువగా ఖర్చులు ఉంటాయి. మందులకు చేసిన అప్పులు తీరిస్తేనే కొత్త మందులు అరువుకు ఇస్తారు. అయితే, పెన్షన్ అందకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

• 27,386 మంది ఉద్యోగులు

వివిధ ప్రభుత్వ శాఖల కింద జిల్లాలో 27,386 మంది ఉద్యోగులు ఉన్నారు. వీరికి ప్రతి నెలా సుమారు రూ. 204.97 కోట్లను జీతాలుగా చెల్లించాల్సి ఉంది. ఒకటవ తేదీకల్లా వీరికి వేతానాలు అందాల్సి ఉండగా నెల ప్రారంభమై రెండు వారాలు గడిచినా బ్యాంకుల్లో నగదు జమ కావడం లేదు. ఇలాంటి పరిస్థితి ఎన్నడూ లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆశాజనకంగా నిమ్మ ధరలు



పొదలకూరు : వారం రోజుల నుంచి నిమ్మ ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. మంచు ప్రభావంతో ఈశాన్య రాష్ట్రాలకు నిమ్మకాయలు తరలిం చకున్నా మిగతా చోట్ల డిమాండ్ ఉందని వ్యాపారులు చెబుతు న్నారు. పొదలకూరు నిమ్మ మార్కెట్లో గురువారం లూజు బస్తా ధర రూ.4వేలు నుంచి 5200 వరకు, పండు కాయలు లూజు రూ.3200 నుంచి 4వేల వరకు ధర పలుకుతున్నాయి. ఇటీవల మిచాంగ్ తుఫాను కారణంగా నిమ్మతోటలు దెబ్బతిన్నాయి. అయితే, సంక్రాంతి పండుగ తర్వాత కొంత డిమాండ్ పెరిగింది. ఇక్కడి కాయలు కోల్‌కతా, పాట్నా, రాయపూర్, రాంచీలతోపాటు దక్షిణాది ప్రాంతాలైన చెన్నై, మధురై, బెంగళూరు, కేరళ ప్రాంతాలకు తరలిస్తున్నారు. చిన్నసైజు ఉన్నప్పుడే కోసేస్తుండటంతో మార్కెట్ చేరిన కాయలను డిమాండ్ ఉన్న ప్రాంతాలకు తరలిస్తున్నారు.

ఎన్నికల విధులు సమర్ధవంతంగా నిర్వహించండి

- అధికారుల శిక్షణలో కలెక్టర్

నెల్లూరు (హరనాథపురం), జనవరి 8 : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై అధికారులు పూర్తి అవగాహన కలిగి సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ హరినారాయణన్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తిక్కన భవన్‌లో ఈఆర్వోలకు, మాస్టర్ ట్రైనర్లకు రెండు రోజుల పాటు జరగనున్న శిక్షణ కార్యక్రమంలో తొలిరోజు గురువారం కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. పొరపాటు జరిగిన తరువాత సరిదిద్దు కోవటం కంటే ముందు గానే పూర్తిగా అర్థం చేసుకొని పోలింగ్ విధులు నిర్వహించాలన్నారు. ఈవీఎంల సీలింగ్ నుంచి మాక్ పోలింగ్ వరకు గత ఎన్నికల కంటే ఇప్పుడు చాలా మార్పులు వచ్చాయని చెప్పారు. ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి బాపిరెడ్డి పోలింగ్ విధులు, ఈవీఎంల పనితీరు, వినియోగం, వీవీప్యాట్లు, బ్యాలెట్ యూనిట్ల పరిశీలన తదితరాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ శిక్షణలో జేసీ రాజేంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

పెరంకొండ ఫైళ్లు మాయం!

కోట్ల రూపాయలకుపైగా అవినీతి జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పెరంకొండ ముంపు గ్రామానికి చెందిన ఫైళ్లు లభ్యం కావడం లేదట!. లబ్ధిదారులకు చెల్లించిన పరిహారం వివరాలను ప్రచురించిన నోటిఫికేషన్లూ దొరకడం లేదట! తెలుగుగంగ ఇంజనీరింగ్, భూసేకరణ అధికారులు, జిల్లా, రాష్ట్ర అధికారుల మధ్య జరిగిన ఉత్తర, ప్రత్యుత్తరాలు కూడా అదృశ్యమయ్యాయట. ఫలానా ఫైల్ నంబర్ చెబితే వెతుకుతారట!

ఇదీ ఓ వ్యక్తికి సమాచార హక్కు చట్టం కింద తెలుగుగంగ భూసేకరణ విభాగం రాపూరు యూనిట్ అధికారులు ఇచ్చిన సమాధానం. మూడేళ్ల క్రితమే ముంపు పరిహారం విడుదలైంది. ఏడాది క్రితమే ఈ పరిహారం చెల్లింపులో జరిగిన అవకతవకలపై జాయింట్ కలెక్టర్ విచారణ జరిపారు. మరి ఇంతలోనే పెరంకొండ వ్యవహారానికి సంబంధించిన ఫైళ్లు లభ్యం కావడం లేదని అధికారులు చెబుతున్నారంటే ఎలా అర్థం చేసుకోవాలి. ఈ అవినీతి భాగోతంపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో కొందరు హైకోర్టులో పిల్ వేసేందుకు సిద్ధమవుతున్నారు.

నెల్లూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : కండలేరు ముంపు గ్రామంగా కలువాయి మండలం పెరంకొండ గ్రామాన్ని ఇంజనీరింగ్ అధికారులు నిర్ధారించారు. దీనిని భూసేకరణకు ప్రతిపాదించగా టీజీపీ భూసేకరణ విభాగం అవార్డులు పాస్ చేసింది. అయితే ఇది ముంపు గ్రామం కాకపోయినా పరిహారం చెల్లించారంటూ మొదటి నుంచీ ఫిర్యాదులు అందుతున్నాయి. పరిహారం చెల్లింపులో కూడా అక్రమాలు జరిగినట్లు ఫిర్యాదులున్నాయి. దీనిపై గతేడాది అప్పటి జేసీ రోణంకి కూర్మనాథ్ విచారణ చేపట్టారు. సర్వే, ఆర్అండ్‌బీ అధికారులను ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి పరిశీలన చేయించారు. నిబంధనలకు విరుద్ధంగా సుమారు రూ.33 కోట్లను అధికంగా చెల్లించారని విచారణలో తేల్చారు. 11 మంది వివిధ హోదాల్లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు బాధ్యులుగా విచారణలో గుర్తించారు. గతంలో టీజీపీలో పనిచేసిన స్పెషల్ కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లను బాధ్యతలను చేసినట్లు సమాచారం. ఇక ఇంజనీరింగ్ విభాగంలో కూడా ఓ ఎస్ఈ, ఈఈ, డీఈ, ఏఈలను బాధ్యులుగా గుర్తించి వారిపై కూడా చర్యలకు సిఫార్సు చేశారు. ఇక పెరంకొండలో పునరావాస పరిహారం తీసుకునే క్రమంలో లబ్ధిదారులు సమ్మతి అని అఫిడవిట్ సమర్పించి ఆ తర్వాత కొందరు పరిహారం పెంపుకై కోర్టును ఆశ్రయించారని కూడా అధికారులు గుర్తించి, ఆ విషయాన్ని కూడా పొందుపరిచారు. ఇటువంటి వారిపై కూడా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇక్కడ చెల్లించిన పరిహారంలో గ్రామంలోని లబ్ధిదారుల కన్నా దళారులకే ఎక్కువగా చేరినట్లు కూడా విచారణలో తేలింది. మొత్తం కథ నడిపించిన ఓ న్యాయవాది కుటుంబ సభ్యుల ఖాతాలకు సుమారు రూ.5 కోట్ల వరకు చేరగా, పలువురు అధికారులకు డబ్బులు, బంగారు ఆభరణాలను కానుకలుగా అందించినట్లు విచారణ సందర్భంగా వెలుగు చూసినట్లు తెలిసింది. జాయింట్ కలెక్టర్ తన నివేదికను సమర్పించి ఆరు నెలలు దాటింది. కానీ నేటికీ ఎటువంటి చర్యలు లేకపోవడం గమనార్హం.

- పునరావాసం పేరిట భారీ అవినీతి
- జేసీ విచారణలో అక్రమాలు బట్టబయలు
- టీజీపీ కార్యాలయంలో ఆ ఫైళ్లు దొరకలేదట!
- ఆర్టీఐకు సమాధానమిచ్చిన అధికారులు
- తప్పించుకునేందుకు తెరవెనుక కుట్రలు

ఆశలన్నీ 'బుగ్గన'పాలు!

- మెట్ట ప్రాంత ప్రజలను నిరాశ పరిచిన బడ్జెట్
- జలవనరుల అభివృద్ధికి నిధులేవి!?
- పారిశ్రామిక ప్రగతికీ మొండిచేయి

ఆత్మకూరు, ఫిబ్రవరి 8 : సార్వత్రిక ఎన్నికల సీజన్... పెండింగ్ ప్రాజెక్టులకు.. కొత్త ప్రాజెక్టులకు రాష్ట్ర బడ్జెట్‌లో భారీగానే నిధుల కేటాయింపులు ఉంటాయని సంబరపడిన జిల్లావాసులకు నిరాశే మిగిలింది. ముఖ్యంగా మెట్ట ప్రాంత ప్రజలను, రైతాంగాన్ని నిరాశపరిచింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ. 2.86 లక్షల కోట్ల అంచనాలతో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రవేశపెట్టిన ఓటాన్ బడ్జెట్‌లో జిల్లాకు ప్రాధాన్యం దక్కలేదు. వెనుకబడిన, వ్యవసాయ ఆధారిత ప్రాంతాలకు ప్రత్యేక కేటాయింపులు ఉంటాయనుకుంటే నిరాశే మిగిలింది. కీలకమైన సోమశిల జలాశయం పూర్తిస్థాయిలో అభివృద్ధికి, సోమశిల నుంచి మెట్ట ప్రాంతాలకు సాగు, తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన ఆనం సంజీవరెడ్డి హైలెవల్ కెనాల్ పనుల ప్రగతికి, ప్రధాన సాగునీటి వనరులకు మొండిచేయి చూపింది. గత ప్రాజెక్టుల్లో నీటి ప్రాజెక్టులకు కేటాయించిన నిధులను పూర్తిగా ఖర్చు చేయకపోవడం అటుంచితే ప్రధానమైన ప్రాజెక్టులను, జలవనరుల అభివృద్ధిని విస్మరించడంపై జిల్లావాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.



శిలాఫలకానికే పరిమితమైన నారంపేట వద్ద పారిశ్రామికవాడ


• పారిశ్రామిక ప్రగతి ఇక కష్టమే!

జిల్లాల పునర్వ్యవస్థీకరణతో పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ప్రాంతాలు తిరుపతి జిల్లాలోకి వెళ్లడంతో నెల్లూరు పారిశ్రామికంగా అభివృద్ధి చెందాల్సిన జిల్లాగా మారిపోయింది. కృష్ణపట్నం పోర్టు ప్రాంతంలో పోర్టు అనుబంధ పరిశ్రమలు మినహాయిస్తే మిగిలిన ప్రాంతాల్లో రైస్ మిల్లులు, చిల్లింగ్ సెంటర్లు మినహాయించి మరే పరిశ్రమలు లేవనే చెప్పాలి. బడ్జెట్‌లో జిల్లాలో పారిశ్రామిక ప్రగతికి ప్రాధాన్యం దక్కలేదు. మార్కెట్ రంగాలకు తగ్గట్టుగా ఎంఎస్ఎంఈ రంగంలో ప్రోత్సాహించాల్సి ఉంది. ఎంఎస్ఎంఈ పార్కుల్లో మౌలిక వసతులు కల్పించాలి. ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి పెట్టుబడిదార్లను ఆహ్వానించటం, వారికి పరిపారిశ్రమ స్థాపనకు కావాల్సిన అన్ని వసతులతో కూడిన భూమిని కేటాయించ గలిగితే జిల్లా అంతట పారిశ్రామికంగా అభివృద్ధి సమానంగా జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి.



• పడకేసిన ఇండస్ట్రియల్ పార్కు

మెట్టప్రాంతాలైన ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాలను పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఆత్మకూరు సమీపంలో ఇండస్ట్రియల్ పార్కు అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. 2020, సెప్టెంబరు 20న ఆర్భాటంగా ఆత్మకూరు మండలం నారంపేట సమీపంలో జాతీయ రహదారి పక్కనే 173 ఎకరాల్లో నూతనంగా ఇండస్ట్రియల్ పార్కుకు దివంగత రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఎట్టకేలకు ఇండస్ట్రియల్ పార్కులో సెంచరీ ఫ్లైవుడ్ పరిశ్రమకు శ్రీకారం చుట్టారు. కానీ ఏం జరిగిందో ఏమోగాని ఈ పరిశ్రమ ముఖ్యమంత్రి జగన్ సొంత జిల్లా కడపలోని బద్వేల్ నియోజకవర్గానికి తరలి వెళ్లింది. అప్పటి నుంచి ఆత్మకూరు ఇండస్ట్రియల్ పార్కులో పరిశ్రమల ఏర్పాటు ఊసే లేకపోవడం గమనార్హం. ఈ క్రమంలో ప్రస్తుత రాష్ట్ర బడ్జెట్‌లో సైతం మెట్ట ప్రాంతాల్లో పారిశ్రామికవాడల అభివృద్ధి ఊసేలేక పోవడంతో మెట్టప్రాంత ప్రజలను నిరాశ పరిచినట్లయింది.



వైరస్‌తో ఎండుతున్న వేపచెట్లు

ఈ ఏడాది మళ్లీ వేప చెట్లకు వైరస్ సోకి ఎండుముఖం పడుతున్నాయి. గత మూడేళ్లుగా ఫిబ్రవరి మాసంలో వైరస్ సోకుతూ ఆకులు ఎండి పూర్తిగా రాలిపోతున్నాయి. కొన్ని చెట్లు నిలువునా ఎండిపోగా మరికొన్ని చెట్లు తెగులు తగ్గి తిరిగి చిగురిస్తున్నాయి. మంచి ఔషధ గుణాలు కలిగిన వేపచెట్లు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడిందని పలువురు వాపోతున్నారు. కాగా, ఈ తెగులు మామిడి, బత్తాయి, బొప్పాయి తదితర పండ్ల తోటలకు ఎక్కడ సోకుతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి వైరస్ నివారణకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

- ఉదయగిరి

హత్యాయత్నం కేసులో నిందితుల అరెస్ట్

నెల్లూరు(క్రైం), ఫిబ్రవరి 8: పాతకక్షల నేపథ్యంలో వ్యక్తిపై హత్యాయత్నం చేసిన ఐదుగురు నిందితులను చిన్నబజారు పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. పోలీసుల సమాచారం మేరకు... నెల్లూరులోని పరమేశ్వరినగర్‌కు చెందిన జాకీర్, జెండావీధికి చెందిన ముజామిల్ నాలుగేళ్ల కిందట జిమ్‌లో ఘర్షణ పడ్డారు. అప్పటి నుంచి జాకీర్‌పై ముజామిల్ కక్షపెంచుకున్నాడు. ఈ నేపథ్యంలో ఈ నెల 4వ తేదీ అర్ధరాత్రి జాకీర్ తన అల్లుడితో కలిసి బైక్‌పై ఇంటికి వెళుతుండగా మెక్లిన్స్‌రోడ్డు వద్ద ముజామిల్ తన స్నేహితులైన ఇరగాళమ్మ సంగానికి చెందిన నారాయణ, నవాబుపేటకు చెందిన విష్ణు, సుబ్రహ్మణ్యం, కుక్కలగుంటకు చెందిన రియాజ్‌తో కలిసి అడ్డుకున్నాడు. జాకీర్‌పై అందరూ కలిసి కత్తులతో దాడిచేసి పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి ముజామిల్‌తోపాటు అతని స్నేహితులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి గాలింపు చేపట్టారు. గురువారం ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ ఆర్టీసీ బస్టాండు వద్ద నిందితులను అరెస్ట్ చేశారు.

భర్తపై అలిగి భార్య ఆత్మహత్య

నెల్లూరు(క్రైం), ఫిబ్రవరి 8: భర్తపై అలిగి భార్య ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసుల సమాచారం మేరకు... నెల్లూరులోని రాయాజీవీధిలో టీ కుమారి(42), శ్రీహరి దంపతులు నివసిస్తున్నారు. వారికి 15 ఏళ్ల క్రితం వివాహమైంది. ఇంటికి దగ్గర్లోనే ప్రింటింగ్ ప్రెస్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. కుమారి తమ్ముడు మహేష్ మనుమసిద్ధినగర్‌లో నూతన ఇంటిని నిర్మించి గృహప్రవేశానికి అక్కా, బావను పిలిచాడు. తమ్ముడికి కొత్త బట్టలు, గిఫ్ట్ కొనేందుకు నగదు ఇవ్వాలని కుమారి భర్తను కోరింది. తన వద్ద లేవని శ్రీహరి చెప్పడంతో మనస్థాపానికి గురైన కుమారి ఇంట్లోని ఫ్యానుకు చీరతో ఉరివేసుకుంది. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులు చిన్నబజారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇన్‌స్పెక్టర్ బీ అశోక్‌కుమార్, ఎస్‌ఐ సైదులు ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జీజీహెచ్ మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అక్కపై తమ్ముడి దాడి

నెల్లూరు(క్రైం), ఫిబ్రవరి 28 : అక్కపై తమ్ముడు దాడి చేసి ఆమె ఇంటికి నిప్పంటించిన ఘటనపై చిన్నబజారు పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు... నెల్లూరులోని ఫత్తేఖాన్‌పేటకు చెందిన సురేఖ, కిశోర్ అక్కా, తమ్ముడు. వీరు ఒకే ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. వీరి మధ్య ఆర్థిక విభేదాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కిశోర్ గురువారం తన అక్కపై దాడి చేసి ఆమె ఇంటికి నిప్పంటించాడు. బాధితురాలు చిన్నబజారు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్‌ఐ సైదులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వెలుగు కార్యాలయంలో అగ్నిప్రమాదం

● కుట్టుమిషన్లు, ఆట వస్తువుల దగ్ధం

ఉదయగిరి, ఫిబ్రవరి 8: పట్టణంలోని పాత వెలుగు కార్యాలయంలో గురువారం అగ్నిప్రమాదం చోటుచేసుకొంది. ఓ భవనంలో ప్రభుత్వ కుట్టుమిషన్లు, ఆట వస్తువులు భద్రపరిచి ఉన్నారు. అయితే గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించడంతో వస్తువులు కాలిపోయాయి. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను అదుపుచేశారు.

'నాడు-నేడు' గోదాములో అగ్నిప్రమాదం

● రూ.2లక్షల విద్యుత్ పరికరాలు దగ్ధం

కలువాయి, ఫిబ్రవరి 8 : స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులకు సంబంధించి మెటీరియల్ నిల్వ ఉంచే స్టోర్ రూమ్‌లో బుధవారం రాత్రి అగ్నిప్రమాదం జరిగింది. రూ.2లక్షల విలువైన విద్యుత్ పరికరాలు దగ్ధమయ్యాయి. స్టోర్ రూమ్‌లో పొగలు వస్తుండంతో చుట్టుపక్కల వారు గమనించి ఉపాధ్యాయులకు సమాచారం ఇచ్చారు. వారు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్బాస్ ఆలీ ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. షార్ట్‌సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగి ఉండవచ్చునని ఫిర్యాదులో పేర్కొన్నారు. సంఘటనా స్థలాన్ని కలువాయి ఎస్‌ఐ అయ్యప్ప పరిశీలించారు.

కలుషిత ఆహారం తిని విద్యార్థులకు అస్వస్థత

ఉదయగిరి, ఫిబ్రవరి 8: ఉదయగిరిలోని మేకపాటి గౌతమ్‌రెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో కలుషిత ఆహారం తిని 30 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురైన సంఘటన గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అపరిశుభ్రంగా ఉన్న వంటశాల, కలుషిత నీరు, పురుగుల అన్నం తినడంతో తీవ్ర వాంతులు, విరోచనాలతో పలువురు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందినట్లు వైద్యులు తెలిపారు. కాగా, అస్వస్థతకు గురైన విద్యార్థినులను వైద్యశాలకు తీసుకెళ్లేందుకు సిబ్బంది సహకరించకపోవడంతో విద్యార్థులే వెళ్లక తప్పలేదు.

వ్యభిచార గృహంపై దాడి

కావలి రూరల్, ఫిబ్రవరి8: పట్టణంలోని బుడం గుంట కాలనీలోని వ్యభిచార గృహంపై బుధవారం రాత్రి రూరల్ సీఐ కాటూరి శ్రీనివాసరావు దాడులు నిర్వహించారు. ముందుగా అందిన సమాచారంతో నిర్వహించిన దాడుల్లో నిర్వాహకురాలితోపాటు ఇద్దరు విటులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని రిమాండ్‌కు పంపినట్లు సీఐ తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీ : నాలుగు పశువుల మృతి

కావలి రూరల్, ఫిబ్రవరి8: గుర్తు తెలియని వాహనం ఢీ కొని నాలుగు పశువులు మృతి చెందాయి. ఈ ఘటన గురువారం రాత్రి కావలి పట్టణ ముసునూరు ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. రోడుపై చెల్లా చెదురుగా పడి ఉన్న పశువుల కళేబరాలను కర్నాటక రాష్ట్రానికి చెందిన ఓ కారు ఢీ కొంది. దీంతో కారు స్వల్పంగా దెబ్బ తినగా, కారులోని వారు త్రుటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. విషయం తెలుసుకున్న రూరల్ సీఐ కాటూరి శ్రీనివాస రావు సంఘటనా స్థలానికి చేరుకుని వాహనాలను నిలిపి, హైవే మొబైల్ సిబ్బంది ద్వారా పశువుల కళేబరాలను తొలగించారు.



రోడ్డుపై పశువుల కళేబరాలను పరిశీలిస్తున్న పోలీసులు

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో
బాయిలర్ లైవ్	140
లేయర్ లైవ్	85
స్కిన్ చికెన్	248
స్కిన్‌లెస్	274
లేయర్	145

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)


ఒక గ్రాము ధర	రూ. 5961
వెండి కిలో ధర	రూ. 72,000
వెండి ఒక గ్రాము	రూ. 74.00

15న దత్త విజయానంద తీర్థ స్వామీజీ రాక

నెల్లూరు (సాంస్కృతికం), ఫిబ్రవరి 8 : అవధూత దత్తపీఠం ఉత్తరాధికారి దత్త విజయానంద తీర్థ స్వామీజీ ఈనెల 15, 16తేదీలలో నెల్లూరు నగరానికి విచ్చేస్తున్నారని సుజాతమ్మ కాలనీలోని శ్రీకృష్ణ యోగ మందిరం, అష్టలక్ష్మీ ఆలయం కమిటీ మేనేజింగ్ ట్రస్టీ డాక్టరు సర్వేపల్లి అజయ్‌కుమార్ తెలిపారు. గురువారం ఆలయ ధర్మకర్తలతో కలిసి ఆయన కరపత్రాలను ఆవిష్కరించి విలేకరులతో మాట్లాడారు. స్వామీజీ ఆధ్వర్యంలో ఆలయంలో 15వతేదీ ఉదయం 10గంటలకు శ్రీసూక్త యాగం, చక్రార్చన జరుగుతాయని తెలిపారు. 16వతేదీ ఉదయం 6 గంటలకు రథ సప్తమి పూజ, ఆదిత్య హృదయ పారాయణం 10గంటలకు చక్రార్చన, మహా సౌరయాగం నిర్వహిస్తారని తెలిపారు. సాయంత్రం 5గంటలకు సరస్వతీ పూజ, 6 గంటలకు దివ్యనామ సంకీర్తనలు జరుగుతాయని, భక్తులు అందరూ తరలిరావాలని కోరారు.

నులిపురుగులతో డేంజర్

విద్యార్థుల్లో రక్తహీనతకు కారణమై శారీరక ఎదుగుదలపై తీవ్ర ప్రభావం చూపుతున్న వాటిలో ప్రధానమైనవి నులి పురుగులు. వీటివల్ల తరచూ అనారోగ్యం పాలవుతూ చదువు సక్రమంగా సాగక మానసిక ఆందోళనతో ఎంతో మంది బాలబాలికలు కుంగిపోతుంటారు. ఈ సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం ఏటా జాతీయ స్థాయిలో నులిపురుగుల నివారణకు చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ఈ నెల 9వ తేదీన 1 నుంచి 19 ఏళ్లలోపు వారితో నులిపురుగుల నివారణ మాత్రలు మింగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఈ కార్యక్రమం జరుగుతుంది. ఇందుకోసం 5.26,399 మంది విద్యార్థులను అధికారులు గుర్తించారు.



నెల్లూరు (వైద్యం), ఫిబ్రవరి 8 : విద్యార్థుల్లో నులిపురుగుల కారణంగా పౌష్టికాహార లోపం, బలహీనత, ఆందోళన, కడుపు నొప్పి, వాంతులు, అతిసార, రక్తహీనత వంటి సమస్యలు ఏర్పడడంతో వీరిలో శారీరక, మానసిక ఎదుగుదల మందకొడిగా సాగుతోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించింది. దీని నివారణకు అల్‌బెండాజోల్ మాత్రలు మింగించాలని సూచించింది.

- విద్యార్థులలో రక్తహీనత, పౌష్టికాహార లోపం
- నులిపురుగులే ప్రధాన కారణం
- నివారణకు మాత్రల పంపిణీ
- జిల్లాలో 5.26 లక్షల మంది విద్యార్థులు
- ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో అమలు

మాత్రలు ఇలా తీసుకోవాలి

- మెబెండజోల్ మాత్ర 500 మిల్లీగ్రాములు తీసుకోవాలి.
- దీనిని నమిలి మింగాలి
- ఈ మందును దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పిల్లలకు ఇవ్వరాదు
- గుండెజబ్బులు, మూర్ఛరోగం ఉన్న పిల్లలకు ఇవ్వరాదు
- కాలేయం వ్యాధితో బాధపడుతున్న పిల్లలకు ఇవ్వరాదు
- పరగడపున ఈ మాత్రలు మింగించరాదు
- భోజనం చేసిన తరువాతే మింగించాలి.
- ఈ మాత్రలు మింగినప్పుడు ఏవైనా దుష్పరిణామాలు వెలుగు చూస్తే వెంటనే ఆరోగ్య కార్యకర్తను సంప్రదించాలి.

నేడు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



ఈ నేపథ్యంలో దేశమంతటా ఈ కార్యక్రమాన్ని ఏటా రెండు సార్లు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. జిల్లావ్యాప్తంగా 2639 ప్రభుత్వ పాఠశాలల్లో, 812 ప్రైవేట్ స్కూళ్లలోనూ ఈ కార్యక్రమం జరగ నుంది. అలాగే 23 ప్రభుత్వ జూనియర్ కళాశాలు, 232 ప్రైవేట్ జూనియర్ కళాశాలలు, డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటీఏ వంటి కళాశాలల్లోనూ మాత్రల పంపిణీకి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. వైద్య ఆరోగ్యశాఖతో పాటు విద్యాశాఖ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఈ నెల 16వ తేదీ వరకు దీనిని కొనసాగిం చేలా అధికారులు కృషిచేస్తు న్నారు. ఈ మాత్రలు మింగడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా వైద్యులు అందుబాటులో ఉంటారు.

వ్యాధి లక్షణాలు

- కడుపు ఉబ్బరం, కడుపునొప్పి
- అతిసార వ్యాధికి గురి కావడం
- శ్వాస ఆడకపోవడం
- బరువు తగ్గిపోవడం
- రక్తహీనతతో బక్కపలచగా మారడం
- కొద్దిగా శ్రమిస్తేనే తీవ్రమైన అలసట ఏర్పడడం
- జ్వర తీవ్రత, ఆకలి లేకపోవడం

నివారణ చర్యలిలా.....

- వ్యాధి లక్షణాలు గుర్తించిన వెంటనే వైద్యులను సంప్రదించాలి
- వ్యాధి రాకుండా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి
- భోజనం ముందు, మలవిసర్జన తరువాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి.
- ఆరుబయట ప్రదేశాల్లో మలవిసర్జన చేయరాదు.
- బహిర్భూమికి వెళ్లినప్పుడు చెప్పులు తప్పక వాడాలి.
- క్రమం తప్పకుండా గోళ్లు కత్తిరించుకోవాలి.
- పండ్లు, కూరగాయలు శుభ్రంగా కడిగి తినాలి

నులిపురుగుల నివారణ మందులు వేస్తాం

విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులు వేస్తాం. రెండేళ్లలోపు చిన్నారులకు అరమాత్రను పొడిచేసి మింగించటం జరుగుతుతుంది. మూడేళ్ల నుంచి 19 ఏళ్ల వారికి ఒక మాత్రను చప్పరించి మింగిచేలా అన్ని ఏర్పాట్లు చేశాం. ఇప్పటికే ఆయా పాఠశాలలకు, కళాశాలలకు మాత్రలు కూడా పంపిణీ చేశాము.



- డాక్టర్ సుధీర్, స్కూల్ హెల్త్ ప్రోగ్రాం జిల్లా అధికారి

సోమశిలలో 23.421 టీఎంసీల నీరు

అనంతసాగరం, ఫిబ్రవరి 8: సోమశిల పూర్తిసామర్థ్యం 77.988 టీఎంసీలు కాగా గురువారం నాటికి జలాశయంలో 23.421 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. దిగువ డెల్టాకు 2,650, ఉత్తర కాలువకు 500, దక్షిణ కాలువకు 350 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నారు.

మెగా డీఎస్సీపై అసెంబ్లీలో తీర్మానం చేయాలి

● కలెక్టరేట్ ఎదుట డీవైఎఫ్ఐ ధర్నా



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

నెల్లూరు (వైద్యం), ఫిబ్రవరి 8 : రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీపై అసెంబ్లీలో తీర్మానం చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) డిమాండ్ చేసింది. గురువారం డీవైఎఫ్ఐ నాయకులు చలో కలెక్టరేట్ కార్యక్రమం చేపట్టారు. వీఆర్సీ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా చేశారు. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమణ మాట్లాడుతూ నాలుగున్నర ఏళ్లుగా అదిగో డీఎస్సీ.. ఇదిగో డీఎస్సీ అంటూ మభ్యపెట్టారన్నారు. ప్రస్తుతం 18,520 ఉపాధ్యాయ ఖాళీలు ఉండగా ఈ నెలాఖరు నాటికి మరో ఐదు వేలు ఖాళీ అవుతాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం చెబుతున్న లెక్కల ప్రకారం 40వేల ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో 25వేల పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీ నిర్వహించకుంటే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఇంటర్ ప్రాక్టికల్స్‌పై నిర్లక్ష్యం వద్దు: డీఆర్వో లవన్న



మాట్లాడుతున్న డీఆర్వో లవన్న

నెల్లూరు (విద్య), ఫిబ్రవరి 8 : ఇంటర్ ప్రాక్టికల్స్ పబ్లిక్ పరీక్షలపై నిర్లక్ష్యం వహించకుండా కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ లవన్న ఆదేశించారు. నెల్లూరులోని డీకే ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో గురువారం ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్షించారు. ఈనెల 11వతేదీ నుంచి జిల్లాలోని 107 కేంద్రాల్లో ప్రయోగ పరీక్షలు జరుగుతాయని, ఇందుకు ఇంటర్‌బోర్డు అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ల్యాబ్‌లు సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం ప్రిన్సిపాళ్ల, ఎగ్జామినర్ల సందేహాలను ఆయన నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐవో డాక్టర్ ఏ శ్రీనివాసులు, డీవీఈవో కే మధుబాబు, డీఈసీ సభ్యులు బీ దీనదయాళ్, పీ వేణుగోపాల్, కే కొండయ్య, డీ ఆదినారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

● కట్టుదిట్టంగా నిర్వహించాలి : విద్యార్థి జేఏసీ

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని కోరుతూ ఏపీ విద్యార్థి జేఏసీ నాయకులు ఇంటర్‌బోర్డు ప్రాంతీయ కార్యాలయంలో ఆర్‌ఐవో శ్రీనివాసులకు వినతిపత్రం అందచేశారు. జేఏసీ ప్రధాన కార్యదర్శి ఆదిత్యసాయి మాట్లాడుతూ కొన్ని కార్పొరేట్ కళాశాలల్లో ప్రయోగ పరీక్షలకు సంబంధించి ల్యాబ్‌లు సరిగా లేకపోవడంతో విద్యార్థులతో సాధన చేయించడం లేదన్నారు. ప్రాక్టికల్ పరీక్షల్లో మార్కుల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. దీనిపై నిఘా ఉంచాలని, అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపి, శ్రీకాంత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో ఆశా వర్కర్లు

కావలి రూరల్, ఫిబ్రవరి8: చలో విజయవాడ కార్యక్రమానికి బస్సులో వెళ్తున్న 23 మంది ఆశావర్కర్లను బుధవారం రాత్రి కావలి ముసునూరు టోల్‌ప్లాజా దగ్గర రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అల్లూరు, నెల్లూరు, గూడూరు ప్రాంతాలకు చెందిన 23 మంది ఆర్టీసీ బస్సులో విజయవాడకు వెళ్తుండగా రూరల్, సర్కిల్ సీఐలు శ్రీనివాస రావు, నాగభూషణం, ఎస్‌ఐ రంతుల్లా సిబ్బంది తో కలిసి అడ్డుకున్నారు. అనంతరం వారిని స్టేషన్‌కు తరలించి గురువారం ఉదయం పంపించినట్లు వారు తెలిపారు.



ముసునూరు టోల్‌ప్లాజా వద్ద బుధవారం రాత్రి ఆశావర్కర్లను అదుపులోకి తీసుకున్న సీఐ శ్రీనివాసరావు

నేడు తై అమావాస్య

వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు

నెల్లూరు (సాంస్కృతికం), ఫిబ్రవరి 8 : పుష్యమాసం ఆఖరిరోజు అమావాస్య తిథిని చొల్లంగి అమావాస్య, మౌని అమావాస్య, తై అమావాస్య పర్వదినంగా జరుపుకుంటారు. ఈ రోజు విశేషమైనది. అందునా ఈ ఏడాది తై అమావాస్య రోజు తిరుమల శ్రీవారి జన్మనక్షత్రమైన శ్రవణ నక్షత్రం కూడా రావడంతో ఇంకా విశేషమైన రోజుగా పండితులు చెబుతున్నారు. ఈ కారణంగా జిల్లాలోని అన్ని వైష్ణవ ఆయాల్లో విశేష పూజలు నిర్వహిస్తున్నారు. నగరంలోని తల్పగిరి రంగనాథస్వామి ఆలయంలో ఉదయం 8.30 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామికి తిరుమంజనం, సాయంత్రం 6.30 గంటలకు స్వర్ణ గరుడసేవ జరుగుతాయని ఆలయ ఈవో డీ వెంకటేశ్వర్లు తెలిపారు నగరంలోని క్రాంతి నగర్‌లో ఉన్న వైద్య వీరరాఘవ స్వామి ఆలయంలో తై అమావాస్య తిరునాళ్ల జరుగుతుంది. దీనికి ఏటా తమిళులు, ఆంధ్రులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శివకేశవులను ఆరాధిస్తారు. ఇందుకోసం స్వామివారి భక్త బృందం చలువ పందిళ్ల, క్యూలైన్లు, తీర్థ ప్రసాదాలు వంటి ఏర్పాట్లు చేసింది. పురాకృత పాపదోషాల నివారణకు, వ్యాధిగ్రస్తులు వ్యాధినివారణకు, విద్యార్థులు విద్యా ప్రాప్తికోసం, కైవల్యం కోసం తై అమావాస్య రోజున వైద్య వీరరాఘవ స్వామిని పూజిస్తారు. ఈరోజు పితృదేవతల ఆశీస్సుల కోసం తర్పణం, పిండ ప్రదానం, దానాలు చేస్తారు.



వైద్య వీరాంజనేయస్వామి ఆలయంలో క్యూలైన్లు, చలువ పందిళ్లు

రేపు మాదిగల యుద్ధ భేరి మహాసభ

సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బయ్య

నెల్లూరు(హరనాథపురం), ఫిబ్రవరి 8 : మాదిగల యుద్ధ భేరి మహాసభను శనివారం సాయంత్రం నెల్లూరులోని నర్తకీ సెంటర్‌లో నిర్వహిస్తున్నామని సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పందిటి సుబ్బయ్య మాదిగ తెలిపారు. నగరంలోని అంబేడ్కర్ భవన్‌లో గురువారం మహాసభ పోస్టర్‌ను విడుదల చేశారు. విలేకరుల సమావేశం నిర్వహించారు. సుబ్బయ్య మాట్లాడుతూ మాదిగలను ఓటు బ్యాంకుగా వాడుకుని, వారికి ఏలాంటి రాజకీయ పదవులు ఇవ్వని పార్టీలకు ఈ మహాసభ ద్వారా మదిగల సత్తాఏమిటో చూపుతామన్నారు. గూడూరు శాసనసభ్యుడిగా పత్రా ప్రకాశరావు తరువాత మదిగలకు ఏలాంటి రాజకీయ ప్రాధాన్యత లేకుండా పోయిందన్నారు. మహాసభకు ముందు నగరంలోని ఏబీఎం కాంపౌండ్ నుంచి ర్యాలీ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇందులో వేలాదిగా మాదిగలు పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు కుడుముల సుబ్బారావు, బద్దెపూడి వెంకటరావు, డీ రాజు తదితరులు పాల్గొన్నారు.



యుద్ధ భేరి మహాసభ పోస్టర్‌ను విడుదల చేస్తున్న సుబ్బయ్య తదితరులు

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

● డీఈవోకు ఆపస్ వినతి

నెల్లూరు (విద్య), ఫిబ్రవరి 8 : జిల్లాలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆపస్ నాయకులు గురువారం డీఈవో రామారావుకు వినతిపత్రం అందచేశారు. త్వరలోనే అన్ని సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని డీఈవో వారికి హామీ ఇచ్చారు. విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు తమకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రధానంగా పదో తరగతి పరీక్షలు విజయవంతంగా నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆపస్ జిల్లా అధ్యక్షుడు కేకే రాజగోపాలాచార్యులు, ప్రధాన కార్యదర్శి పీ అనిల్‌కుమార్, రాష్ట్ర గౌరవ సలహాదారు టీ రమేష్‌బాబు, రాష్ట్ర కార్యదర్శి ఎం రామకృష్ణ, జిల్లా అదనపు కార్యదర్శి పీజే రాజేశ్వరరావు, ఉపాధ్యక్షుడు ఆర్‌వీ రమణారెడ్డి, గౌరవ సలహాదారు రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



డీఈవో రామారావును సత్కరిస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

ఏపీటీఎఫ్ అభినందనలు

జిల్లా నూతన విద్యాశాఖాధికారి రామారావుకు ఏపీటీఎఫ్ నాయకులు అభినందనలు తెలిపారు. విద్యాశాఖ జిల్లా కార్యాలయంలో గురువారం డీఈవోను మర్యాదపూర్వకంగా కలిశారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సురేంద్రరెడ్డి, గౌరవాధ్యక్షుడు శివకోటారెడ్డి, రాష్ట్రనేతలు జనార్దన్‌రావు, రియాజ్, కృష్ణారెడ్డి, జుల్ఫికర్ అలీ, ఆర్ వెంకటేశ్వర్లు రెడ్డి, ఆరిఫ్ హుస్సేన్ పాల్గొన్నారు.

నిరుపయోగంగా నీటిశుద్ధి కేంద్రాలు

తాగునీటి కోసం ప్రజల అవస్థలు

ఉదయగిరి రూరల్, ఫిబ్రవరి 8: గ్రామీణ ప్రాంత ప్రజలకు శుద్ధిజలాలు అందించేందుకు ఏర్పాటు చేసిన సామాజిక నీటిశుద్ధి కేంద్రాలు నిర్వహణ లేక నిరుపయోగంగా మారాయి. గత ప్రభుత్వ హయాంలో రూ.లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన కేంద్రాలు ప్రస్తుతం ధ్వంసమై మూలకు చేరాయి. కొన్ని కేంద్రాల్లో మోటార్లు, ట్యాంకులు, ఇతరత్రా పరికరాలు సైతం చోరీకి గురయ్యాయి. అధికారులు వాటిపై దృష్టి పెట్టకపోవడంతో ప్రస్తుతం అవి ఎందుకూ పనికిరాకుండా పోయాయి. దీంతో ప్రజలు తాగునీటిని కొనుగోలు చేసి



జీ.చెర్లోపల్లిలో నిరుపయోగంగా ఉన్న శుద్ధిజల కేంద్రం

తాగాల్సిన దుస్థితి నెలకొంది. ప్రధానంగా మండలంలోని జీ.చెర్లోపల్లి, కొండాయపాళెం, వీరారెడ్డిపల్లి గ్రామాల్లో ఒక్కో శుద్ధి జల కేంద్రాన్ని రూ.12.30 లక్షల వ్యయంతో ఏర్పాటు చేశారు. ప్రారంభించిన కొద్ది రోజుల పాటు కేంద్రాలు బాగా పనిచేశాయి. అనంతరం వాటి నిర్వహణ మరిచిపోవడంతో మరమ్మతులకు గురై మూలకు చేరాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి శుద్ధిజల కేంద్రాలకు మరమ్మతులు చేపట్టి తాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

పవన్ కల్యాణ్‌ను కలిసిన భోగినేని

ఉదయగిరి రూరల్, ఫిబ్రవరి 8: జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్‌ను ఉదయగిరి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు భోగినేని కాశీరావు బుధవారం రాత్రి మంగళగిరి పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులు, స్థానిక సమస్యలను పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషిచేయాలని పవన్‌కల్యాణ్ సూచించినట్లు కాశీరావు తెలిపారు. పవన్‌కల్యాణ్‌ను కలిసిన వారిలో జిల్లా, మండల జనసేన పార్టీ నాయకులు పోలిశెట్టి శ్రీనివాసులు, కల్లూరి సురేంద్ర, బండారు సత్యనారాయణ, తదితరులున్నారు.



పవన్‌కల్యాణ్‌కు సమస్యలు వివరిస్తున్న కాశీరావు

ఆశా వర్కర్ల ఆందోళన



ఆందోళన చేస్తున్న ఆశావర్కర్లు

అనంతసాగరం, ఫిబ్రవరి 8: సమస్యల పరిష్కారం కోసం స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట గురువారం ఆశా వర్కర్లు ఆందోళన చేపట్టారు. తమ సమస్యలు పరిష్కరించాలని తహసీల్దారు నరసింహ రావుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు అన్వర్‌బాష తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ఉదయగిరి రూరల్, ఫిబ్రవరి 8: ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా గురువారం తహసీల్దారు నెహ్రూబాబు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని గంగిరెడ్డిపల్లి, గానుగపెంటపల్లి, గుడినరవ, వెంగళరావునగర్, గండిపాళెంతోపాటు ఉదయగిరి పట్టణంలోని పోలింగ్ కేంద్రాల పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో విద్యుత్, నీటి వసతి, ర్యాంపులు తదితర వాటిని పరిశీలించారు. వసతుల్లేని పోలింగ్ కేంద్రాల్లో వసతుల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వేయరు రవి, సిబ్బంది పాల్గొన్నారు.

న్యాక్ కేంద్రం తనిఖీ

ఉదయగిరి రూరల్, ఫిబ్రవరి 8: పట్టణంలోని న్యాక్ కేంద్రాన్ని గురువారం జిల్లా శిక్షణాధికారి బీ అప్పారావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రంలోని వసతులు, బోధన విధానంపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా వివిధ చేతివృత్తులు చేసుకొనే వారికి ఈ కేంద్రం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కేంద్రం ద్వారా చేతివృత్తుల వారు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ లక్కీడ్రాలో విజేతలకు బహుమతులు

ఉదయగిరి రూరల్, ఫిబ్రవరి 8: ఉదయగిరి ఆర్టీసీ డిపో పరిధిలోని ఉదయగిరి-సీతారామపురం మార్గంలో తిరిగే బస్సుల ప్రయాణికుల ఆదరణ పొందేందుకు లక్కీడ్రా నిర్వహించినట్లు డిపో మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ జనవరి మాసంలో సీతారామపురం మార్గంలో తిరిగిన బస్సుల్లో లక్కీడ్రా బాక్సులు ఏర్పాటు చేశామన్నారు. కాగా లక్కీడ్రాలో మహేష్, ఝాన్సీరాణి విజేతలుగా నిలిచారన్నారు. వారికి బహుమతులు అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం, వెంకటేశ్వర్లు, సలాం, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్‌గా శివకుమార్‌రెడ్డి

సంగం, ఫిబ్రవరి 8: స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం త్రిసభ్య కమిటీ చైర్మన్‌గా పెరమన గ్రామానికి చెందిన పందిళ్లపల్లి శివకుమార్‌రెడ్డిని నియమించారు. శివకుమార్‌రెడ్డి పదవీ కాలం జనవరి 31తో ముగియడంతో ప్రభుత్వం గతంలోని త్రిసభ్య కమిటీ సభ్యుల పదవీ కాలాన్ని మరో ఆరు నెలలపాటు పొడిగిస్తూ జీవో విడుదల చేసింది. దీంతో శివకుమార్‌రెడ్డి చైర్మన్‌గా మరో ఆరు నెలలపాటు కొనసాగనున్నారు. దీంతో ఆయన మేకపాటి రాజమోహన్ రెడ్డికి, స్థానిక శాసనసభ్యుడు విక్రమ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

రానున్న ఎన్నికల్లో వైసీపీ ఓటమి తథ్యం

● టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెంచలబాబు

ఉదయగిరి రూరల్, ఫిబ్రవరి 8: ప్రజల్లో తెలుగుదేశం పార్టీకి రోజు రోజుకు ఆదరణ పెరుగుతోందని, రానున్న ఎన్నికల్లో వైసీపీకి ఓటమి తథ్యమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచలబాబు యాదవ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక చెంచలబాబు అతిథిగృహంలో కార్యకర్తలతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీలోకి వలసలు అధికమయ్యాయని, ఎన్నికల సమయానికి వైసీపీ ఖాళీ అవుతుందన్నారు. సీఎం జగన్‌రెడ్డి మరలా అధికారం చేజిక్కించుకొనేందుకు ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి మాయ చేస్తున్నారన్నారు. జనసేన, టీడీపీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో టీడీపీ 160 అసెంబ్లీ సీట్లు కైవసం చేసుకొని చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ బయ్యన్న, నాయకులు ఎల్‌సీ రమణారెడ్డి, సయ్యద్ జాఫర్‌మొహిద్దీన్, ఆవుల వెంకటేశ్వర్లు, శివ, బ్రహ్మారెడ్డి, బాలకృష్ణ, చల్లగొలుసు రమణయ్య, సురేష్, సుమన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న చెంచలబాబు

అంకెల గారడీ బడ్జెట్ : బొల్లినేని

ఉదయగిరిరూరల్, ఫిబ్రవరి 8: ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రవేశపెట్టిన బడ్జెట్ లెక్కలు అంకెల గారడీని తలపిస్తున్నాయని మాజీ శాసనసభ్యుడు బొల్లినేని వెంకటరామారావు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రజలపై పన్నుల బాదుడు తప్ప ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని దుయ్యబట్టారు. ఆరోగ్యశ్రీ, పొదుపు సంఘాలకు బడ్జెట్‌లో మొండిచేయి చూపించడం ఎంతవరకు సమంజసమన్నారు. అలాగే రైతుభరోసా లబ్ధిదారుల సంఖ్యను తగ్గించడంతో పాటు సున్నావడ్డీ రుణాలు, జగనన్న విద్యాదీవెన, నేతన్న నేస్తం పథకాల్లోనూ కోత విధించారన్నారు. బీసీ సబ్‌ప్లాన్ నిధులను సైతం దారి మళ్లించి 30 పథకాలను రద్దు చేశారన్నారు. ఇలాంటి వికృత చేష్టలతో రాష్ట్రాన్ని అప్పులాంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎద్దేవా చేశారు.

దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి

ఉదయగిరి, ఫిబ్రవరి 8: నియోజకవర్గంలోని దివ్యాంగుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఉదయగిరి నియోజకవర్గ బీజేపీ నాయకుడు రమేష్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సక్షమ్ ఆధ్వర్యంలో దివ్యాంగుల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు నూరు శాతం రాయితీతో బస్‌పాసులు, రూ.10 వేలు పింఛన్, ట్రైసైకిళ్లు, అంత్యోదయ బియ్యం కార్డులు అందేలా కృషి చేస్తానన్నారు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తన సొంత నిధులతో దివ్యాంగులను ఆదుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు మండవ వెంకట్రావు, సక్షమ్ జిల్లా నాయకుడు ఆదోని రమణయ్య, నాయకులు ఆవుల రాజా, సయ్యద్ షాబ్‌జాన్, రోశయ్య, జయసుధ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్‌రెడ్డి

మార్చి 8, 9 తేదీల్లోపు పొగాకు వేలం నిర్వహించాలి

మర్రిపాడు, ఫిబ్రవరి 8: డీసీపల్లి పొగాకు బోర్డులో గురువారం రైతుల ఫ్లోర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకుడు మూలి వెంగయ్య మాట్లాడుతూ మార్చి 8, 9 లోపల పొగాకు వేలం నిర్వహించాలని, ఆర్డరు పెట్టిన ప్రతీ కంపెనీల బయ్యర్లు వేలంలో పాల్గొనేలా చూడాలని, ప్రతీ కేజీ ధర రూ. 250 ఉండేలా చూడాలని, కొనుగోలు చేసిన వారంలోపు నగదును రైతు అకౌంట్‌లో జమచేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వేలం నిర్వహణాధికారి జి రాజశేఖర్, రైతు నాయకులు నరసపనాయుడు, బోర్డు పరిధిలోని రైతులు, పాల్గొన్నారు.

పదిలో నూరు శాతం ఫలితాలకు కృషి

సంగం, ఫిబ్రవరి 8: జిల్లాలో మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షల్లో నూరుశాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు కావలి డివిజన్ డిప్యూటీ డీఈవో రఘురామయ్య తెలిపారు. గురువారం ఆయన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూరు శాతం ఫలితాల సాధనకు ప్రత్యేక తరగతులతోపాటు స్టడీక్లాస్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా సాయంత్రం సమయంలో ఉపాధ్యాయులు విద్యార్థుల ఇళ్లకు వెళ్లి నైట్ విజిట్ చేసి వారికి సందేహాలు ఉంటే నివృత్తి చేయాలని సూచించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో జానకిరామ్, మల్లయ్య, ప్రధానోపాధ్యాయులు బుజ్జయ్య, పాల్గొన్నారు.



రికార్డులను తనిఖీ చేస్తున్నడిప్యూటీ డీఈవో

తహసీల్దారుకు సన్మానం

ఉదయగిరి రూరల్, ఫిబ్రవరి 8: మండల తహసీల్దారుగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన నెహ్రూబాబును గురువారం స్థానిక కార్యాలయంలో మండల వైసీపీ నాయకులు సన్మానించారు. మెట్ట ప్రాంత రైతులు, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయనకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముర్తుజాహుస్సేన్, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గడియాల్చీ యస్థానీ, వైసీపీ నాయకులు జీ శ్రీనివాసులురెడ్డి, యస్థానీ, అక్కులరెడ్డి, ఉప్పుటూరి శ్రీనివాసులు, హరి, యస్థానీ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ వేగవంతం చేయండి

సంగం, ఫిబ్రవరి 8: సచివాలయాల్లో జరుగుతున్న ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు వేగవంతం వేసి త్వరగా పూర్తిచేయాలని ఆర్డీవో మధులత ఆదేశించారు. గురువారం ఆమె సంగం సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ల వివరాలను తహసీల్దారు రమాదేవిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి సచివాలయం పరిధిలో చేయాల్సిన, చేసిన రిజిస్ట్రేషన్లు గురించి ఆరా తీశారు. అనంతరం పల్లిపాలెంలో శ్లాబు పెచ్చులూడి పడుతున్న పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి ప్రత్యామ్నాయంగా అంగన్‌వాడీ కేంద్రం భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు రమాదేవి, పలువురు అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



తహసీల్దారుతో మాట్లాడుతున్న ఆర్డీవో

కులవివక్ష చూపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

● తహసీల్దార్‌కు ఎమ్మార్పీఎస్ నేతల వినతి

వింజమూరు, ఫిబ్రవరి 8: మండలంలోని మాధవనగర్‌లో మాదిగల పట్ల కులవివక్ష చూపుతూ ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకుడు పందిటి అంబేద్కర్ మాదిగ స్థానిక తహసీల్దారు రామకృష్ణారెడ్డికి వినతిపత్రం అందచేశారు. గ్రామంలో ఫ్లోరిన్ కారణంగా ఓ దాత సహాయంతో ఏర్పాటుచేస్తున్న వాటర్ ప్లాంట్‌ని కొంతమంది కులంపేరుతో దూషిస్తూ అడ్డుకోవాలని చూస్తున్నారన్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వాటర్ ప్లాంట్ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ మండల ఇన్‌చార్జ్ గోచిపాతల ఆనంద్‌మాదిగ, మొలబంటి సుధాకర్‌మాదిగ, మొలబంటి మాధవ, మొలబంటి శ్రీను, కుల్లూరి కొండయ్య, మొలబంటి రామయ్య, మొలబంటి నాగయ్య, మొలబంటి మాల్యాద్రి, పాల్గొన్నారు.

ఆత్మకూరు తహసీల్దారుగా శివనాగిరెడ్డి

ఆత్మకూరు, ఫిబ్రవరి 8 : ఆత్మకూరు తహసీల్దారుగా ఎస్ శివనాగిరెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. శివనాగిరెడ్డికి పలువురు వీఆర్వోలు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

కావలి

కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

పేదల బియ్యం పక్కదారి !

● మహిళల ద్వారా కొనుగోళ్లు ● అధికారపార్టీ నేతల అండదండలు

వలేటివారిపాలెం, ఫిబ్రవరి 8: మండలంలో రేషన్ బియ్యం అక్రమ దందా జోరుగా సాగుతుంది. ఎండీయూ నిర్వాహకులు కార్డుదారులకు బియ్యం ఇచ్చినట్లే తిరిగి కిలో రూ.8 వంతున కొనుగోలు చేస్తున్నారు. మరికొన్ని గ్రామాల్లో మహిళలకు కూలి ఇచ్చి రేషన్ బియ్యం సేకరిస్తున్నారు. అనంతరం వాటిని నిల్వ చేసి, రాత్రిళ్లు లారీల్లో కావలికి అక్కడ నుంచి చెన్నైకి తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ దందాకు అధికార పార్టీ నాయకుల అండదండలు ఉండడంతో మండల అధికారులు పట్టించుకోవడం లేదు. కాగా పలు సందర్భాలలో పోలీసులు, విజిలెన్స్ అధికారులు దాడులు చేసి రేషన్ బియ్యం పట్టుకున్నారు. అయినా అధికారుల కళ్లుగప్పి అక్రమార్కులు బియ్యాన్ని సరిహద్దులు దాటిస్తున్నారు. బియ్యం పక్కదారి పట్టకుండా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని మండలంలోని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



వైసీపీ నేత బాబుల్‌రెడ్డి టీడీపీలో చేరిక

కావలి, ఫిబ్రవరి8: కావలి రూరల్ మండలం వైసీపీ మాజీ అధ్యక్షుడు చింతం బాబుల్‌రెడ్డి గురువారం తన అనుచరులతో టీడీపీలో చేరారు. ముసునూరులోని కావ్యక్రిష్టారెడ్డి నివాసంలో జరిగిన ఓ కార్యక్రమంలో బాబుల్‌రెడ్డికి క్రిష్టారెడ్డి టీడీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా క్రిష్టారెడ్డి మాట్లాడుతూ మాజీ సైనికుడితో ప్రారంభమైన టీడీపీలో చేరికలు ఎన్నికల వరకు కొనసాగుతాయన్నారు. కావలిలో దుష్టపాలనను సాగనంపే వరకు పోరాడతామన్నారు.

● జగ్జీవన్‌రామ్ స్మృతివనం ఏర్పాటుకు కృషి

టీడీపీ అధికారంలోకి వచ్చాక కావలిలో జగ్జీవన్‌రామ్ స్మృతివనం, అరుంధతీయులకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషిచేస్తానని కావ్య క్రిష్టారెడ్డి తెలిపారు. కావలి అరుంధతీయపాలెం నుంచి అరుంధతీయులు తప్పెట్ల మోతల మధ్య పట్టణంలో ర్యాలీగా ముసునూరులోని ఆయన ఇంటికి వచ్చి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పేదరికం నుంచి వచ్చిన వాడినని పేదల కష్టాలు తెలుసునని, ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో బొమ్మా రామారావు, జానకి, పులి శ్రీను, పులి జయంతి, దావులూరి తిరుపతమ్మ, వసంత్‌కుమార్, కత్తి విజయ్ తదితరులు పాల్గొన్నారు.



వైసీపీ నేత బాబుల్‌రెడ్డిని టీడీపీలోకి ఆహ్వానిస్తున్న కావ్య క్రిష్టారెడ్డి

డీ వార్మింగ్‌ను విజయవంతం చేయండి

లింగసముద్రం, ఫిబ్రవరి 8 : మండలంలో శుక్రవారం జరిగే డీ వార్మింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పీ రమేష్ చెప్పారు.గురువారం ఆయన మాట్లాడుతూ స్థానిక ఆరోగ్య కేంద్రంలో డీ వార్మింగ్ కార్యక్రమం మందులను బుధవారమే పంపిణీ చేసినట్టు చెప్పారు. ఏడాది నుంచి 19 ఏళ్ల లోపు పిల్లలందరికి మధ్యాహ్న భోజనం అనంతరం ఆల్బెండోజోల్ మాత్రలు మింగించాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

11న కలిగిరి మండల సమావేశం

కలిగిరి, ఫిబ్రవరి 8: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 11న మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ మెట్టుకూరు శిరీష అధ్యక్షతన నిర్వహించనున్నట్లు సూపరింటెండెంట్ ఎస్‌ఎస్‌వీ బ్రహ్మాచారి తెలిపారు. అన్ని శాఖల ప్రగతిపై సమావేశంలో చర్చిస్తామని, అధికారులు సమగ్ర నివేదికతో రావాలన్నారు.

వివాదాస్పద డొంక దారి పరిశీలన

ఉలవపాడు, ఫిబ్రవరి 8: కరేడు గ్రామంలో రెండు కులాల మధ్య తలెత్తిన వివాదాస్పద డొంక పోరంబోకు దారిని గురువారం తహసీల్దార్ కే రవిబాబు పరిశీలించారు. కర్మకాండలకు వెళ్లే మార్గాన్ని గ్రామంలోని ఓరుగంటి రెడ్లు ఆక్రమించుకున్నారని, ఆది ఆంధ్ర కాలనీ వాసులు గత మంగళవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. కాగా గురువారం రెవెన్యూ సిబ్బందితో కలిసి ఆయన డొంకను పరిశీలించి ఇరువర్గాలతో మాట్లాడారు. సామరస్యంగా సమస్యను పరిష్కరించుకోవాలని చెప్పారు. సర్వే చేసి సమగ్ర నివేదిక ఇవ్వాలని సర్వేయర్ శ్రీనివాసులను ఆదేశించారు. కాగా రెవెన్యూ అధికారులు మాదిగలకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో న్యాయపోరాటం చేయాల్సి వస్తుందని మహాజన సోషలిస్టు పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్‌చార్జి రావినూతల ముత్తుమాదిగ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

తక్షణ సాయంతో ప్రాణదాతలుగా మారండి



మాట్లాడుతున్న ఆర్టీవో సుధాకర్‌రెడ్డి

కావలి రూరల్, ఫిబ్రవరి 8: ప్రమాద సమయంలో ప్రతి ఒక్కరూ తక్షణ సాయం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఆర్టీవో వై. సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీసాయి డిగ్రీ కళాశాలలో గురువారం జాతీయ రహదారి మాసోత్సవాల్లో భాగంగా అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో సుధాకర్‌రెడ్డి, ఎంవీఐ సుందరరావు, అసిస్టెంట్ ఎంవీఐ కరుణాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలు ప్రమాదానికి గురైనప్పుడు ఇన్సూరెన్స్ రావాలంటే తప్పనిసరిగా రవాణాశాఖ నిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ బాధ్యులు రవిప్రకాష్, వాయిస్ ఆఫ్ ముస్లిం మైనారిటీ, ఏడీవీ సంస్థ, అమ్మానాన్న ఫౌండేషన్ సభ్యులు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష అట్టల పంపిణీ

ఉలవపాడు : రామాయపట్నం జడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు అదే పాఠశాలకు చెందిన పీడీకే జీవన్ కుమార్ గురువారం పరీక్ష అట్టలు అందచేశారు. పీడీ కుమార్తె చిన్నారి రోహిత జీవన్ చేతుల మీదగా అట్టలు అందించి వారికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. కార్యక్రమంలో హెచ్‌ఎం. ఎస్ కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీసు స్టేషన్ తనిఖీ

ఉలవపాడు : కందుకూరు డీఎస్పీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఏ శ్రీనివాస్ గురువారం ఉలవపాడు పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఎస్సై ఏ బాజీరెడ్డి విధి నిర్వహణలో భాగంగా అందుబాటులో లేరు.

ఎస్టీయూ మండల కమిటీ ఎన్నిక

ఉలవపాడు : ఎస్టీయూ మండల కమిటీ ఎన్నిక గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శ్రీహను అభిషేక్ అధ్యక్షతన జరిగింది. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఏవీ నాయుడు, జీ రమేష్‌లను ఎన్నుకోగా, ఉపాధ్యక్షులుగా పీ పిచ్చయ్య, యూ శ్రీనివాసులు, వై రాములు, బీవీ నాగమణి, సీహెచ్ చెంచయ్య, కార్యదర్శులుగా కే జీవన్ కుమార్, ఎం లక్ష్మీ, యూ మురళి, టీవీ రత్తమ్మ, పీ వెంకట్రావు, కోశాధికారిగా ఆర్ భాస్కర్, మైనారిటీ కార్యదర్శిగా ఎస్‌కే బాబ్జి, మహిళా కార్యదర్శిగా ఎం అరుణకుమారిలను ఎన్నుకున్నారు.

దోమల నివారణకు చర్యలు

కావలి : పట్టణంలో దోమల నివారణకు మున్సిపల్ అధికారులు గురువారం చర్యలు చేపట్టారు. పట్టణంలోని మురుగు కాలువల్లో స్ప్రేయింగ్, వీధుల్లో ఫాగింగ్‌ను చేపట్టారు. పట్టణంలో దోమలు ఎక్కువగా ఉండటంతో ప్రజలు చర్యలు చేపట్టారు.



కాంగ్రెస్‌కు గణనీయమైన సీట్లు

కావలి,ఫిబ్రవరి8: వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గణనీయమైన సీట్లు సాధిస్తుందని కావలి కాంగ్రెస్ ఇన్‌చార్జి చింతల వెంకట్రావు తెలిపారు. కావలి జర్నలిస్ట్‌క్లబ్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్‌లో పదవులు పొందిన రాష్ట్ర అధికార ప్రతినిధి లేళ్లపల్లి సురేష్‌బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమలశెట్టి వాసు, పట్టణ అధ్యక్షుడు పొదలకూరు కల్యాణ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు మానసలకు ఆయన నియామక పత్రాలు అందచేసి, అభినందించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలన్నా, నిరుద్యోగ సమస్య తీరాలన్నా, కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. కాగా పేద, మధ్య తరగతి వారంతా కాంగ్రెస్‌కు ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు.



మాట్లాడుతున్న చింతల వెంకట్రావు

ఉచిత కుట్టు శిక్షణ ప్రారంభం

కందుకూరు, ఫిబ్రవరి 8: పేద మహిళలకోసం టీడీపీ ఆధ్వర్యంలో ప్రారంభించిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో మూడవ బ్యాచ్‌కు గురువారం నుంచి శిక్షణను పార్టీ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బ్యాచ్‌లో ఎక్కువమంది దరఖాస్తు చేసుకోవటంతో మూడు షిఫ్ట్‌లలో శిక్షణనిచ్చేలా చేశామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దామా మల్లేశ్వరరావు, ముచ్చు శ్రీను, షేక్ రఫీ, చిలకపాటి మధుబాబు, కూనం నరేంద్ర, వడ్డెళ్ల రవిచంద్ర, షేక్ సలాం తదితరులు పాల్గొన్నారు.



కుట్టు శిక్షణ ప్రారంభిస్తున్న ఇంటూరి

కమ్మపాలెంలో ప్రముఖులు

జలదంకి, ఫిబ్రవరి8: శ్రీకాకుళం పార్లమెంటు టీడీపీ ఉపాధ్యక్షుడు గొట్టిపాటి కొండపనాయుడు తల్లి సుబ్బమ్మ ఉత్తరక్రియలు గురువారం మండలంలోని కమ్మపాలెంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యానాయుడు, కావలి టీడీపీ ఇన్‌చార్జి కావ్య క్రిష్టారెడ్డి, ఉదయగిరి టీడీపీ నేత కాకర్ల సురేష్, ఆయన సోదరుడు సునీల్, కావలి, ఉదయగిరి నియోజకవర్గాలకు చెందిన వివిధ రాజకీయపార్టీల నాయకులు తదితరులు హాజరయ్యారు. కొండపనాయుడును పరామర్శించి ఆయన తల్లి సుబ్బమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

పొగాకు అనధికారిక విక్రయాలపై కఠిన చర్యలు

కందుకూరు, ఫిబ్రవరి 8: వేలం కేంద్రాల వెలుపల పొగాకు కొనుగోళ్లు, అమ్మకాలు నిషిద్ధమని, అనధికారికంగా అమ్మినా, కొనుగోలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని పొగాకు బోర్డు సెక్రటరీ దివి వేణుగోపాల్,ఆర్‌ఎం ఎం. లక్ష్మణరావులు స్పష్టం చేశారు. గురువారం పట్టణంలోని రెండో వేలంకేంద్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా బోర్డు అధికారులు, రైతు ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పొగాకు రెలుపులు, క్యూరింగ్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలిచ్చారు. కార్యక్రమంలో వేలం నిర్వహణాధికారి రాజగోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ మోటారుకు త్వరలో మరమ్మతులు

చిత్రగుంట, ఫిబ్రవరి 8: విద్యుత్ మోటరును పలుమార్లు మరమ్మతు చేయించినా సమస్య పరిష్కారం కాలేదని, ప్రస్తుతం బయట నుంచి నీరు తెప్పించుకుంటున్నామని వైద్యాధికారిని జీ హారిక తెలిపారు. త్వరలో మరమ్మతులు చేసేందుకు చర్యలు తీసుకుంటునట్లు తెలిపారు. కోవూరుపల్లి పీహెచ్‌సీలో గురువారం ఆమె మాట్లాడుతూ నెల క్రితం నుంచే సమస్య ఏర్పడిందరన్నారు.

ఇందుపూరు కుటుంబానికి పలువురి పరామర్శ

చిత్రగుంట, ఫిబ్రవరి 8: బోగోలు మండలం కోవూరుపల్లికి చెందిన టీడీపీ నాయకులు, ఇందుపూరు కుటుంబ సభ్యులను గురువారం పలువురు నేతలు పరామర్శించారు. కావలి టీడీపీ నాయకులు మాలేపాటి సుబ్బానాయుడు, కావ్యకృష్టారెడ్డి వేర్వేరుగా వచ్చి పరామర్శించారు. మాజీ మండల అధ్యక్షుడు ఇందుపూరు ధనుంజయరెడ్డి పార్టీ కోసం ఎంతగానో పని చేశారని మాలేపాటి అన్నారు. అనంతరం కుటుంబ సభ్యులు ఇదుపూరు రామోహన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, భాస్కర్‌రెడ్డిలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎం.నాగేశ్వరావు, ఎల్.సుధీర్‌బాబు, కాంద్ర రఘురామ్‌నాయుడు, ఎల్.మాధవరావు, ఎన్.రంగ య్య, నిరంజన్‌రెడ్డి, నేతి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి ఏడు గంటల విద్యుత్‌ను ఒప్పుకోం..

చిత్రగుంట, ఫిబ్రవరి 8: వ్యవసాయానికి ఏడు గంటల విద్యుత్ ఇస్తే ఊరుకునేదిలేదని టీడీపీ మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరావు అన్నారు. బోగోలు మండలంలో గురువారం రెండు గంటలు విద్యుత్ కోత పెట్టారని రైతులు మొరపెట్టుకోవడంపై ఆయన స్పందించారు. ఈ విషయమై విద్యుత్ శాఖ అధికారిని వివరాలు కోరామని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 7 గంటల విద్యుత్ అందచేస్తున్నామని ఏఈ చెప్పారని అన్నారు. అధికారులు స్పందించి 9గంటల విద్యుత్ ఇవ్వకుంటే ఉద్యమిస్తామన్నారు. ఆయన వెంట కాంద్ర రఘురామ్‌నాయుడు, కోడూరు వెంకటేశ్వర్లురెడ్డి, గద్దె కొండయ్య, యర్రం వెంకటేశ్వర్లురెడ్డి తదితరులు ఉన్నారు.

బీజేపీ సమన్వయకర్తగా హరిబాబు బాధ్యతలు

కందుకూరు, ఫిబ్రవరి 8: బీజేపీ కందుకూరు నియోజకవర్గ సమన్వయకర్తగా ఆపార్టీ సీనియర్ నాయకుడు ఘట్టమనేని హరిబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆ పార్టీ మండలాల బాధ్యులు, అనుబంధ సంఘాల బాధ్యులు, సీనియర్ నాయకులతో పాటు కార్యకర్తలు, అభిమానులు పాల్గొని హరిబాబును అభినందించారు. సమావేశంలో పార్టీ నాయకులు మన్నేపల్లి వరప్రసాదరావు, మువ్వల భూషయ్య, జొన్నాదుల సురేష్, చిన్ని పాండురంగయ్య, ఉన్నం భాస్కరరావు, జొన్నాదుల మోహనరావు, బెజవాడ వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



బాధ్యతలు స్వీకరించిన ఘట్టమనేని హరిబాబు తదితరులు

దివ్యాంగుల పాఠశాలలో జన్మదిన వేడుకలు

కందుకూరు, ఫిబ్రవరి 8: పట్టణంలోని గోకరాజుపాలెంకు చెందిన చిన్నారి దండే జ్ఞానఖ్యాతి ఆరాధ్య తన జన్మదిన వేడుకలను గురువారం కోవూరు రోడ్డులో ఉన్న స్వర్ణ స్వయంకృషి దివ్యాంగుల పాఠశాలలో జరుపుకున్నారు. చిన్నారులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయటంతో పాటు వారికి అవసరమైన సరుకులు అందజేశారు. కార్యక్రమంలో చిన్నారి తల్లిదండ్రులు రమేష్, మంజూష, గంటా వెంకటరావు, కె. హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

వైద్యం అందక మూగజీవాల మృత్యువాత

● నష్టపోతున్న పాడి రైతులు

కొడవలూరు ఫిబ్రవరి8: గ్రామాల్లో పశువైద్యం దయనీయంగా మారింది. వైద్యసేవలదించాల్సిన పశువైద్య సిబ్బంది జాడే కనిపించడం లేదు. దీంతో పశువులకు కాలానుగుణంగా వచ్చే వ్యాధుల నివారణపై అవగాహన కల్పించే పరిస్థితి కనిపించడంలేదు. కొన్ని వ్యాధులకు మందులు ఆర్బీకే, పశువైద్యశాలల్లో లేకపోవడంతో బయటి నుంచి కొనుగోలు చేయాల్సి వస్తోందని పాడిరైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యాధి నిరోధక టీకాలు వేయడంతో సిబ్బంది నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.

● **మూడు పశువైద్యశాలలు ఉన్నా...**

మండలంలోని కొత్తవంగల్లు, యల్లాయపాలెం, పెయ్యలపాలెం, కమ్మపాలెం, రేగడిచెలిక గ్రామాల్లో ప్రజలు ఎక్కువగా పాడిపై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రస్తుతం చలికాలం కావడంతో పశువులకు, జీవాలకు చర్మ వ్యాధులు, శ్వాస కోశవ్యాధులు వచ్చి మృత్యువాత పడుతున్నాయి. మండలంలోని కొడవలూరు, యల్లాయపాలెం, కమ్మపాలెం గ్రామాల్లో పశు వైద్య శాలున్నాయి. కాగా పెయ్యలపాలెంలో ఆవులు, ఎద్దులకు లీపీ

పశువులు చనిపోతున్నాయి..

పశువులకు సరైన వైద్యం అందడంలేదు. టీకాలు వేయడంలేదు. గత ఏడాది మా గ్రామంలో సుమారు 25 పైగా గేదెలు, జీవాలు మరణించాయి.

- పీ చెంగయ్య
పాడి రైతు, కొత్తవంగల్లు



మేత కోసం వెంపర్లాడుతున్న జీవాలు

వైరస్ సోకి రెండు నెలల్లో పదుల సంఖ్యలో మృత్యువాత పడ్డాయి. కొత్తవంగల్లులో జీవాలకు పిల్లిముసురు, నోటి జబ్బు, బొబ్బర వ్యాధి, గాలికుంటు వ్యాధి సోకి సుమారు 70కి మరణించాయి. ఉన్నతాధికారులు స్పందించి పశువు లకు వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

నేడు చెన్నూరు రోడ్డులో విద్యుత్‌కు అంతరాయం

బుచ్చిరెడ్డిపాళెం,ఫిబ్రవరి8: స్థానిక చెన్నూరురోడ్డులో విద్యుత్ స్తంభాలు మార్చుతున్న సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు సహకరించాలని ఆమె కోరారు.

నేడు న్యాయవాదులు విధుల బహిష్కరణ

కోవూరు, ఫిబ్రవరి 8: ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూమి హక్కుల చట్టాన్ని నిరసిస్తూ శుక్రవారం కోర్టు విధులను బహిష్కరించాలని న్యాయవాద సంఘం తీర్మానించింది. స్థానిక బార్ అసోసియేషన్ హాలులో గురువారం సమావేశమైన న్యాయవాదులు ఈ మేరకు తీర్మానించినట్లు అధ్యక్షుడు సీహెచ్ వంశీధరరెడ్డి, కార్యదర్శి పీ బాబు తెలిపారు. కోర్టు విధుల్ని ఈనెల 16వరకు బహిష్కరించాలని తీర్మానించినందున కక్షిదారులు కూడా సహకరించాలని వారు కోరారు.

రేపు సమావేశం

కోవూరు, ఫిబ్రవరి8: జిల్లాలోని బహుజన సామాజిక వర్గాలకు చెందిన న్యాయవాదుల సమావేశం శనివారం నెల్లూరులోని ఐఎంఏ హాలులో నిర్వహించనున్నట్లు ఏపీ బహుజన లాయర్స్ ఫోరమ్ కన్వీనర్ కే అనూరాధ తెలిపారు. సమావేశానికి జిల్లాలోని బహుజన సామాజిక వర్గాలకు చెందిన న్యాయవాదులంతా హాజరుకావాలని ఆమె కోరారు.

నేడు డయల్ యువర్ డీఎం

రాపూరు(డక్కిలి), ఫిబ్రవరి 8 : రాపూరు ఆర్టీసీ డిపోలో శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ డీఎం అనిల్‌కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ ప్రయాణికులకు ఏవైనా సమస్యలు ఉంటే ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల లోపు 9959225651కి ఫోన్‌చేసి తెలియచేయవచ్చని పేర్కొన్నారు.

ఈకేవైసీని రెండురోజుల్లో పూర్తి చేయండి

బుచ్చిరెడ్డిపాళెం,ఫిబ్రవరి8: మండలంలో నిర్వహిస్తున్న ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ పథకాల ఈకేవైసీని రెండు రోజుల్లో పూర్తి చేయాలని డీఎల్‌డీవో వసుమతి ఆదేశించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో రాజ్యలక్ష్మితో కలిసి ఆమె పంచాయతీ సెక్రటరీలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పంచాయతీల వారీగా ఆ రెండు పథకాలపై జరిగిన ఈకేవైసీ నమోదు శాతం వివరాలను అడిగి తెలుసుకున్నారు. తక్కువశాతం నమోదు చేసినవారితో చర్చించారు. త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

దళితులకు ఇళ్లు నిర్మించకపోవడం దారుణం

● మాజీ మంత్రి సోమిరెడ్డి ఆగ్రహం



మాట్లాడుతున్న మాజీ మంత్రి సోమిరెడ్డి

తోటపల్లి గూడూరు, ఫిబ్రవరి 8 : తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో దళితులకు ఇళ్లు నిర్మిస్తే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటికి బిల్లులు రాకుండా మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి అడ్డుకున్నారని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. మండలంలోని పాపిరెడ్డిపాలెంలో గురువారం బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ దళితుల ఓట్లతో అధికారంలో వచ్చిన ప్రభుత్వం కనీసం ఇళ్లు కూడా నిర్మించకపోవడం దారుణమన్నారు. టీడీపీ హయాంలోనే ప్రతి గ్రామంలో లింక్ రోడ్లు వేశామని, అభివృద్ధి జరిగిందన్నారు. ఎన్నికల్లో టీడీపీని ఆదరించి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, టీడీపీ మండల అధ్యక్షుడు సన్నారెడ్డి సురేష్‌రెడ్డి, సోమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కోడూరు శ్రీనివాసరెడ్డి, ఇంగిలాల నిర్మలమ్మ, ఇంగిలాల చైతన్య కుమార్, కొణతం రఘుబాబు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. కాగా, వైసీపీ నుంచి 40 కుటుంబాలు టీడీపీలో చేరారు. వారికి సోమిరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ప్రాణాలు కాపాడితే రూ. 5వేలు



బుచ్చి : రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న రవాణాశాఖ అధికారులు

బుచ్చిరెడ్డిపాళెం,ఫిబ్రవరి8: రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగాగాయపడిన వారిని, ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని రక్షించిన వారికి కలెక్టర్ రూ. 5వేలు, ప్రశంసాపత్రం అందచేస్తారని రవాణాశాఖ అధికారులు తెలిపారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా గురువారం వారు బుచ్చిలో రోడ్డు సేఫ్టీపై ప్రజలకు అవగాహన కల్పించారు. గుడ్ సమారిటన్ లా ప్రకారం ప్రమాదాలకు గురైన వారికి సహాయం అందించిన వారి పేరు చెప్పనవసరం లేదన్నారు. ఒకవేళ చెప్పినా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. కార్యక్ర మంలో డాక్టర్ కుమార్, స్వరూపారాణి, రఘువర్ధన్‌తోపాటు రవాణాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

● **రోడ్డు భద్రతా మాసోత్సవాలపై అవగాహన**

ఇందుకూరుపేట : మండలంలోని కొమరిక గ్రామ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆర్టీసీ నెల్లూరు-2 డిపో ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు రోడ్డు భద్రతా మాసోత్సవాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారికి వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం హెచ్ఎం దశరథరామిరెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం తమ పాఠశాలలో నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం శివకేశవ యాదవ్, ఎస్‌కె.కరీముల్లా, ఏవీ.గిరిధర్, ఎస్‌కె.జలీల్‌బాషా, వెంకటశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసమే రాజకీయ ప్రస్థానం



బుచ్చి 12వవార్డులో పర్యటిస్తున్న దినేష్‌రెడ్డి

బుచ్చిరెడ్డిపాళెం,ఫిబ్రవరి8: కోవూరు నియోజకవర్గ ప్రజల కోసమే తన రాజకీయ ప్రస్థానమని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. ప్రజల కోసం ప్రతి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం బుచ్చి 12వ వార్డు ఇన్‌చార్జి మయూరి ప్రభాకర్, స్థానిక నాయకులతో కలిసి వార్డులో పర్యటించారు. స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో అన్నీ సమస్యలేనని ప్రజలు వాపోతున్నారన్నారని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందన్నారు. అధికారంలోకి వస్తే నియోజకవర్గంలో మాఫియాలకు తావులేకుండా, అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎంవీ.శేషయ్య, బత్తుల హరికృష్ణ, హరనాథ్, చైతన్య, రామానాయుడు, ప్రభాకర్‌రెడ్డి, సుధాకరయ్య తదితరులు పాల్గొన్నారు.

మాజీ రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్‌కు నివాళి

నెల్లూరు (వైద్యం), ఫిబ్రవరి 8 : భారత దేశ మూడవ రాష్ట్రపతిగా పనిచేసిన భారతరత్న డాక్టర్ జాకీర్‌హుస్సేన్‌కు పలువురు నివాళులర్పించారు. గురువారం ఆయన జయంతి సందర్భంగా వెంకటేశ్వరపురంలోని ఆయన విగ్రహానికి అవాజ్, ప్రజాసంఘాల నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అవాజ్ కమిటీ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ గొప్ప విద్యావేత్త జాకీర్‌హుస్సేన్ అన్నారు. కార్యక్రమంలో అవాజ్ నాయకులు షేక్ చాన్‌బాషా, సయ్యద్ రఫూఫ్, షేక్ రియాజ్, సీఐటీయూ నేతలు కత్తి శ్రీనివాసులు, మూలం ప్రసాద్, దస్తగిరి బాబు, తదితరులు పాల్గొన్నారు.

నేడు శ్రీవారి కల్యాణం

నెల్లూరు (సాంస్కృతికం), ఫిబ్రవరి 8 : నగరంలోని బాలాజీనగర్ అద్దాల సాయిమందిరం సమీపంలో శుక్రవారం సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం జరగనుంది. శ్రీవారి జన్మనక్షత్రమైన శ్రవణ సందర్భంగా వికాస్ ప్రజాహిత సేవా సమితి అధ్యక్షుడు 14వ డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాప్‌కుమార్‌రెడ్డి, జ్యోతి దంపతులు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ అర్చక శిక్షణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ ఎన్ తనూజ విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఈ-క్రాప్‌నకు ఈకేవైసీ తప్పనిసరి : ఏడీఏ

నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 8 : ప్రతి రైతు ఈ-క్రాప్‌తోపాటు ఈకేవైసీ చేయించుకోవాలని నెల్లూరు డివిజన్ వ్యవసాయ అధికారి ఎన్ శ్రీనివాసులు స్పష్టం చేశారు. గురువారం మండలంలోని గొల్లకందుకూరు, వెల్లంటి, ములుముడి గ్రామాల్లో పంట పొలాలను ఆయన పరిశీలించారు. స్థానిక రైతులతో మాట్లాడారు. ఈ-క్రాపు చేయించుకోవడం ద్వారా రైతులకు బీమా సౌకర్యం లభిస్తుందని తెలిపారు. రైతు భరోసా కేంద్రాల్లో ఈ-కాపు నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్వీ నాగ మోహన్ పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్ ఆత్మవిశ్వాసం పెంచుతుంది..

● అసిస్టెంట్ కలెక్టర్ సంజనా సిన్హా ● 'డీకేడబ్ల్యూ'లో ఉపకార వేతనాల పంపిణీ



ఉపకార వేతనాల మెగా చెక్కు అందిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ సంజనా సిన్హా

నెల్లూరు (విద్య), ఫిబ్రవరి 8 : స్కాలర్‌షిప్ అనేది విద్యార్థులకు ఆర్థిక ఆసరా అందించడంతోపాటు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని అసిస్టెంట్ కలెక్టర్ సంజనాసిన్హా అన్నారు. నగరంలోని డీకే ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గురువారం మల్‌బార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమానికి ఆమె అతిథిగా హాజరయ్యారు. విద్యార్థినులు ఉపకారవేతనాలను సక్రమంగా వినియోగించుకుని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ఆర్‌ఐవో డాక్టర్ ఏ శ్రీనివాసులు మాట్లాడుతూ కళాశాలలోని 58 మంది విద్యార్థినులకు రూ.5.12లక్షలు అందచేశారన్నారు. మల్‌బార్ సంస్థ అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ట్రస్ట్ ప్రతినిధి షాహిల్ మాట్లాడుతూ సీఎస్ఆర్‌లో భాగంగా తమ సంస్థ ఈ స్కాలర్‌షిప్‌ను అందచేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సీహెచ్ రవీంద్రనాథ్, అధ్యాపకులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

● దుకాణాలే లక్ష్యంగా చెలరేగుతున్న చోరులు
● తాళాలు పగులగొట్టి అందినకాడికి దోపిడీ
● అడ్డూఆపూ లేని చైన్ స్నాచర్స్
● ఇతర రాష్ట్రాల వ్యక్తులపై అనుమానం
● భీతిల్లుతున్న నగర వాసులు

నెల్లూరులో దొంగలు పడ్డారు !





చోరీ సొత్తును స్వాధీనం చేసుకుని కేసు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి తదితరులు(ఫైల్)

నెల్లూరు(క్రైం), ఫిబ్రవరి 8: నెల్లూరు నగరంలో ఇటీవల జరుగుతున్న వరుస చోరీలు ప్రజలకు కంటిపై కునుకు లేకుండా చేస్తున్నాయి. కొద్దిరోజుల క్రితం ఒకే రాత్రి పలు దుకాణాలను లక్ష్యంగా చేసుకొని దుండగులు దోపిడీలకు పాల్పడ్డారు. దీంతో వ్యాపారులు రాత్రి పూట ఇళ్లలో ప్రశాంతంగా నిద్రపోలేక పోతున్నారు. చోరీలకు పాల్పడినవారు సాక్ష్యాలు లేకుండా సీసీ ఫుటేజీలను ఛిద్రం చేస్తున్నారు. ఈ క్రమంలో దొంగలను పట్టుకోవడం పోలీసులకు సవాల్‌గా మారింది.

● **గొలుసు దొంగల ఇష్టారాజ్యం**

నెల్లూరు నగరంలో గొలుసు దొంగలు ఇష్టారాజ్యంగా రెచ్చిపోతున్నారు. వాకింగ్‌కు వెళుతున్న మహిళలను, రోడ్డుపై ఒంటరిగా వెళుతున్న స్త్రీలను లక్ష్యంగా చేసుకుని బంగారు గొలుసులను దోచుకెళుతున్నారు. దీంతో మహిళలు రోడ్లపైకి రావాలన్నా, కొత్త వ్యక్తులతో మాటాడాలన్నా భయపడిపోతున్నారు. ఈ చోరీపై పలు కోణాల్లో విచారణ చేస్తున్న పోలీసులు ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

జరిగిన చోరీలను పరిశీలిస్తే...

● ఈనెల 1వతేదీ రాత్రి వేదాయపాలెంలోని ఓ సూపర్ మార్కెట్ షట్టర్లను తెరిచి గుర్తుతెలియని దుండగులు నగదు దోచుకెళ్లారు. ఆ తరువాత సమీపంలోని పలు దుకాణాల షట్టర్లు తెరిచి చిల్లర నగదును పట్టుకెళ్లారు.

● అలాగే గత నెల 19వతేదీన నగరంలో మూడు చోట్ల చోరీలు జరిగాయి. బాలాజీనగర్ పోలీసుస్టేషన్ పరిధిలోని మినీబైపాస్‌లోని ఓ వస్త్రదుకాణం లో దుండగులు షట్టర్లు తెరిచి రూ.35 వేలు నగదు, కళ్లజోళ్లను దోచుకెళ్లారు.

● అదేరోజు నగర శివార్లలోని కల్లూరుపల్లిలో ఓ దుకాణంలో కూడా చోరీకి పాల్పడ్డారు.

● గతనెల 31వతేదీ జగదీష్‌నగర్‌లోని ఓ అపార్ట్‌మెంట్ సమీపంలో పిండిమిల్లుకు వెళ్లి వస్తున్న వృద్ధురాలు సుజాతమ్మను ఇద్దరు వ్యక్తులు నిలిపి చిరునామా చెప్పాలంటూ అడిగారు. ఎవరి చిరునామా అని ఆమె అడుగుతుండగా, మెడలోని సుమారు రూ.3 లక్షల విలువ చేసే బంగారు గొలుసు, నల్లపూసల దండను తెంపుకెళ్లారు.

● సరస్వతినగర్‌లో నివాసం ఉంటున్న రమణమ్మ తన ఇంటి ముందు నిలబడి ఉండగా, గుర్తుతెలియని వ్యక్తులు బైక్‌పై వచ్చి చిరునామా అడుగుతున్నట్లు నటిస్తూ ఆమె మెడలోని ఐదు సవర్ల బంగారు గొలుసును లాక్కెళ్లారు.

● పడారుపల్లి గ్రామదేవత గంగమ్మ ఆలయంలో కూడా చోరీకి పాల్పడ్డాడు. గర్భగుడి తాళాలు పగులగొట్టి అమ్మవారి మెడలోని బంగారు మంగళసూత్రాన్ని లాకెళ్లారు.

● ఎన్టీఆర్ నగర్‌కు చెందిన సరోజనమ్మ ఇంటి వద్దే చిల్లర దుకాణం నిర్వహిస్తున్నారు. అక్కడికి గుర్తుతెలియని వ్యక్తులు బైక్‌పై వచ్చారు. వాటర్‌బాటిల్ తీసుకుని నగదు ఇస్తున్నట్లు దగ్గరకు వచ్చి, ఆమె మెడలోని మూడు సవర్ల బంగారు గొలుసును దోచుకెళ్లారు.

● అలాగే నాగేంద్రనగర్‌లో రామచంద్ర, అంజలిదేవి దంపతులు నివాసం ఉంటున్నారు. గతనెల 19వ తేదీ రాత్రి అంజలిదేవి కుమారుడు ఎదురింటిలో ఆడుకునేందుకు వెళ్లాడు. కుమారుడ్ని తీసుకువచ్చేందుకు ఆమె వెళ్లింది. ముఖానికి మాస్క్ ధరించిన వ్యక్తులు బైక్‌పై వచ్చి ఆమె మెడలోని నాలుగు సవర్ల బంగారు గొలుసును తెంపుకెళ్లారు. ఇలా వరుస దొంగతనాలతో నగర ప్రజలు భీతిల్లిపోతున్నారు.

నారాయణతోనే నెల్లూరు అభివృద్ధి

● టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి



టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేస్తున్న కోటంరెడ్డి

నెల్లూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరు నగర అభివృద్ధి మాజీ మంత్రి పొంగూరు నారాయణతోనే సాధ్యమని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. ఆయన గురువారం 13వ డివిజన్ గౌడ హాస్టల్ సెంటర్, వేపదొరువు రోడ్ ప్రాంతాల్లో ఇంటింటికి తిరుగుతూ టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో చంద్రబాబును, నగరంలో నారాయణను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే భూగర్భ డ్రైనేజీ, తాగునీటి పథకాలను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రెండుసార్లు అనిల్‌కుమార్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే కనీసం దోమల నియంత్రణ కూడా చేయలేకపోయారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉచ్చి భువనేశ్వరీ ప్రసాద్, కాయల తిరుపతి, శ్రీకృష్ణ, పావురాళ్ల రమేష్, బీబీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పవన్ ఆదేశిస్తే ఎక్కడి నుంచైనా పోటీ

● టిడ్కో ఇళ్లపై రేపు మహాధర్నా ● జనసేన నాయకుడు జానీ మాస్టర్



సమావేశంలో మాట్లాడుతున్న జానీ మాస్టర్

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), ఫిబ్రవరి : అధికార దాహం, పదవీ వ్యామోహం లేదని, నెల్లూరులో పెరిగినందుకు ఈ ప్రాంతానికి ఏదో ఒకటి చేయాలన్న ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చానని జనసేన పార్టీ నాయకుడు, కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ తెలిపారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ ఎక్కడి నుంచి పోటీ చేయమన్నా సిద్ధంగా ఉన్నానని, లేనిపక్షంలో పార్టీ జెండా మోయడానికీ సిద్ధమేనని చెప్పారు. నగరంలోని ఓ హోటల్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పేదల సొంతింటి కల నేరవేర్చడానికి టీడీపీ హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను పేదలకు పంపిణీ చేయకుండా వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. వైసీపీ నిరంకుశ వైఖరికి నిరసనగా శనివారం టిడ్కో ఇళ్ల వద్ద మహా ధర్నా చేపట్టనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత నాయకులు కారంపూడి కృష్ణారెడ్డి, ఈగ సురేష్, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, నాయకులు నాగరత్నం, గుడి హరిరెడ్డి, ప్రశాంత్, గుర్రం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ అంతా అంకెల గారడీనే : అజీజ్



స్థానికులతో మాట్లాడుతున్న అబ్దుల్ అజీజ్

నెల్లూరు(వ్యవసాయం), ఫిబ్రవరి 8 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంతా అంకెల గారడీనే అని టీడీపీ నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ విమర్శించారు. 51వ డివిజన్ కపాడిపాళెంలో గురువారం ఆయన బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆర్థిక మంత్రి బుగ్గన బడ్జెట్ అంచనాలేమో కొండంత ఉన్నాయని, ఖర్చులేమో పిసరంత ఉన్నాయని ఎద్దేవా చేశారు. పన్నుల బాదుడు తప్ప కొత్త అంశాలేవీ లేవన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అప్పులప్రదేశ్‌గా జగన్ అండ్ కో మార్చేశారని ధ్వజమెత్తారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుని రాష్ట్ర భవిష్యత్తును కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మీదూరి ప్రశాంత్ కుమార్, కమతం ప్రశాంత్‌కుమార్, బాలా, కుమార్ మంగళం, జానా వాసు, ఎంబేటి సందేశ్, వాదనాల నరేష్, బండి ప్రవీణ్‌కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు. కాగా, రాష్ట్ర బడ్జెట్‌ను ప్రజా వ్యతిరేక బడ్జెట్‌గా తాము పరిగణిస్తున్నామని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య పేర్కొన్నారు. రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వాస్తవాలకు దూరంగా రాష్ట్ర బడ్జెట్ ఉందన్నారు. ఈ సమావేశంలో క్లస్టర్ ఇన్‌చార్జి జలదంకి సుధాకర్, నాయకులు శివకుమార్, నందిపాటి శ్యాం తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఆరోగ్య కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

నెల్లూరు (వైద్యం), ఫిబ్రవరి 8 : జిల్లాలోని మహిళా ఆరోగ్య కార్యకర్తల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఎన్ఎంలు జిల్లా వైద్యాధికారి డాక్టర్ పెంచలయ్యను కోరారు. ఈ మేరకు ఏపీఎన్జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో గురువారం డీఎంహెచ్‌వోకు వినతిపత్రం అందజేశారు. ఏఎన్ఎం, హెచ్‌వీ, పీహెచ్ఎన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు కరుణమ్మ మాట్లాడుతూ 2016 నుంచి 2018 వరకు పలు కార్యక్రమాలు ఆన్‌లైన్ చేసినందుకు ప్రభుత్వం రూ.2వేలు ఇచ్చేదని, 2019 నుంచి ఆ మొత్తాన్ని ఇవ్వకపోగా సుమారు 36 యాప్‌ల భారం ఏఎన్ఎంలపై వేసి పని ఒత్తిడి పెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇస్తున్న పారితోషికం మరలా ఇప్పించాలని కోరారు. 25 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఏఎన్ఎంలకు ఉద్యోగోన్నతి, 12 ఏళ్లు పూర్తి చేసిన వారికి ఇంక్రిమెంట్ ఇవ్వాల్సి ఉండగా ప్రభుత్వం ఆలస్యం చేస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్ర మంలో ఏపీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు పెంచలరావు, కోశాధికారి బండారు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు నందిమండలం అంజనేయవర్మ, మహిళా చైర్‌పర్సన్ చిన్నమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠువ్యాధిపై అవగాహన పెంచుకోవాలి

నెల్లూరు (వైద్యం), ఫిబ్రవరి 8 : కుష్ఠువ్యాధిపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని అదనపు జిల్లా వైద్యాధికారి, కుష్ఠువ్యాధి నివారణ అధికారి డాక్టర్ ఖాదర్‌వలీ సూచించారు. గురువారం నగరంలోని కోటమిట్ట పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో స్పర్శ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కుష్ఠువ్యాధి బాధితులపై వివక్ష చూపరాదని, వారిని ఆదరించి సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వం తరపున అన్ని ఆరోగ్య కేంద్రాల్లో వ్యాధిగ్రస్తులకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ చిల్లకూరు నవీన్‌కృష్ణ, కమ్యూనిటీ ఆర్గనైజర్ తిరుపతయ్య, డీపీఎంవో డాక్టర్ సుబ్బయ్య, ఏపీఎంవో రమణారెడ్డి, హెచ్ఎం శ్రీనివాసులు, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమాండ్ కంట్రోల్‌తో సత్వర పరిష్కారం



కమాండ్ కంట్రోల్ విభాగంలో మేయర్ స్రవంతి

నెల్లూరు(సిటీ), ఫిబ్రవరి 8 : కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ వ్యవస్థతో పారిశుధ్య సమస్యలకు సత్వర పరిష్కారం చూపుతామని నగర మేయర్ పొట్లూరి స్రవంతి తెలిపారు. సంబంధిత అధికారులతో కలిసి ఆమె గురువారం కమాండ్ కంట్రోల్ పనితీరును పరిశీలించారు. నగర వ్యాప్తంగా పారిశుధ్య వ్యవస్థను ఇక్కడి నుంచే పరిశీలించవచ్చన్నారు. నగర వాసులు వారి సమస్యలను 18004251113 లేదా 14420లకు ఫోన్ ద్వారా తెలిపిన పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల నివారణ వారోత్సవాలు ప్రారంభం

నెల్లూరు (సాంస్కృతికం), ఫిబ్రవరి 8 : జమాల్ ఏ ఇస్లామీ హింద్ నెల్లూరు శాఖ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ వరకు మత్తు పదార్థాల నివారణకు ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆ సంస్థ ఉపాధ్యక్షుడు అబుల్ హసన్ తెలిపారు. గురువారం జమాత్ ఏ ఇస్లామీ హింద్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి మత్తు పదార్థాలకు బానిసలైన వారిని గుర్తించి కౌన్సెలింగ్ ఇస్తామన్నారు. కౌన్సిలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిరాజ్, ఖయ్యూం, సందానీ తదితరులు పాల్గొన్నారు.

రంగనాథస్వామి సేవలో పొన్నం ప్రభాకర్ సతీమణి

నెల్లూరు (సాంస్కృతికం), ఫిబ్రవరి 8 : తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సతీమణి మంజుల గురువారం రాత్రి రంగనాథస్వామిని దర్శించుకున్నారు. ఆమెకు ఈవో వెంకటేశ్వర్లు, ధర్మకర్తల మండలి సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఆమె ఆలయ మర్యాదలు స్వీకరించారు. శుక్రవారం బాలాజీనగర్‌లో జరిగే కల్యాణ వెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు మంజుల నగరానికి వచ్చారు.

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలుచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పత్రిక పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ కింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

నెల్లూరు ఏసీఎం	9985411424
నెల్లూరు ఏసీవో	9542727676
నెల్లూరు సిటీ	8179815202
నెల్లూరు రూరల్	8885688410
కోవూరు	8008894200

డబుల్ ధమాకా?

సుమారు 2 వేల డబుల్ ఎంట్రీలను గుర్తించిన టీడీపీ శ్రేణులు

- ఒక్కొక్కరికి రెండేసి ఓట్లు
- చంద్రగిరిలో ఒకటి, తిరుపతిలో మరొకటి



తిరుచానూరు, తిరుపతి
ఆంధ్రజ్యోతి

దొంగ ఓట్ల దందాలో రాష్ట్రంలోనే చంద్రగిరి టాప్ అని జరుగుతున్న ప్రచారం నిజమనిపించేలా రోజుకో వ్యవహారం వెలుగు చూస్తోంది. ముసాయిదా జాబితాలో లోపాలు గుర్తించి సరిదిద్దమని కోరుతూ అధికారులకు నివేదించిన తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ప్రస్తుతం తుది జాబితా పట్టుకుని ఇల్లిల్లూ తిరుగుతుండడంతో కుప్పలు తెప్పలుగా అవకతవకలు బయటపడుతున్నాయి. ఇవి పొరబాట్లా? తెలివిగా చేసిన పనులా? ఎవరు చేశారు? బీఎల్‌ఏలు ఏమి చేస్తున్నారు? ఈ సందేహాలకు అధికారులు సమాధానాలు ఇవ్వకపోతే దొంగ ఓట్ల వ్యవహారంలో వీరూ పాత్రధారులే అని జనం నమ్మే ప్రమాదం ఉంది. చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో తాజాగా వెలుగు చూసిన కొన్ని విచిత్రాలు ఇవీ...

సేమ్ టు సేమ్!

చంద్రగిరి, తిరుపతి నియోజకవర్గాలు దాదాపు కలగలిసిపోయినట్టుగా ఉంటాయి. దీంతో కొందరు ఓటర్లు డబుల్ ధమాకా కొట్టేశారు. రెండు నియోజకవర్గాల్లోనూ ఓటర్లుగా నమోదయ్యారు. ఎపిక్ నెంబర్లు వేర్వేరుగా ఉంటాయి.చంద్రగిరి జాబితాలో ఇంటి పేరు ఓటరు పేరు కంటే ముందు వుంటే, తిరుపతి జాబితాలో ఓటరు పేరు తర్వాత ఇంటి పేరు వుంటుంది. ఇంటి నెంబరు మారుతుంది. ఇక వయసు, తండ్రి పేరు, ఫొటో.. అన్నీ యధాతథంగా అవే ఉంటాయి. ఇటువంటివి దాదాపు రెండు వేల దాకా ఉన్నట్టు టీడీపీ నాయకులు చెబుతున్నారు. కొన్ని ఉదాహరణలు ఇవీ...

చంద్రగిరి పరిధిలో	తిరుపతి పరిధిలో
తిరుపతి రూరల్ మండలం ఉప్పరపల్లి	**తిరుపతి అర్బన్ మంచాల వీధి స్కూలు వెనుక వీధి**
పోలింగ్ కేంద్రం నంబరు: 215	పోలింగ్ కేంద్రం నంబరు: 37
ఓటరు: పాటలపతి కిరణ్‌కుమార్ (24)	ఓటరు: కిరణ్ కుమార్ పాటలపతి (24)
ఓటరు సీరియల్ నంబరు: 190	ఓటరు సీరియల్ నంబరు: 866
ఎపిక్ నంబరు: ఏవైఎం 3439098	ఎపిక్ నంబరు: ఏవైఎం 3630415
తండ్రి ప్రసాద్ బాబు.	తండ్రి ప్రసాద్ బాబు
ప్లాట్ నంబరు 307, బీ బ్లాక్.	ఇంటి నంబరు 5-12-ఎస్1-119
చంద్రగిరి కావమ్మ గుడి వీధి	**తిరుపతి అర్బన్ మండలం గాజు వీధి**
పోలింగ్ కేంద్రం నంబరు: 151	పోలింగ్ కేంద్రం నంబరు: 32
ఓటరు: బండ పూజిత్ (19)	ఓటరు: పూజిత్ బండ (19)
ఓటరు సీరియల్ నంబరు: 281	ఓటరు సీరియల్ నంబరు: 233
ఎపిక్ నంబరు: ఐఏఎక్స్ 3240520	ఎపిక్ నంబరు: ఏవైఎం 4303368
తండ్రి: కృష్ణమూర్తి	తండ్రి: కృష్ణమూర్తి
ఇంటి నంబరు: 20-60	ఇంటి నంబరు: 4-2-21బి-11
తిరుపతి రూరల్ మంగళం బాలకృష్ణాపురం	**తిరుపతి అర్బన్ ఇస్కాన్ రోడ్డు వీధి**
పోలింగ్ కేంద్రం నంబరు: 331	పోలింగ్ కేంద్రం నంబరు: 41
ఓటరు: జగదీప్ పేరేచర్ల (42)	పేరు: జగదీప్ పేరేచర్ల (42)
ఓటరు సీరియల్ నంబరు: 819	ఓటరు సీరియల్ నంబరు: 673
ఎపిక్ నంబరు: ఐఏఎక్స్ 3231412	ఎపిక్ నంబరు: ఏవైఎం 2153658
తండ్రి: జగన్‌మోహన్ రావు	తండ్రి: జగన్‌మోహన్ రావు
ఇంటి నంబరు: 405	ఇంటి నంబరు: 6-15-ఎస్4-126
తిరుపతి రూరల్ పేరూరు రిక్షా కాలనీ	**తిరుపతి అర్బన్ ప్రమీలా స్టోర్స్ వీధి**
పోలింగ్ కేంద్రం నంబరు: 184	పోలింగ్ కేంద్రం నంబరు: 45
ఓటరు: ఎస్ఆర్ కాంచన (49)	ఓటరు: కాంచన ఎస్ఆర్ (49)
ఓటరు సీరియల్ నంబరు: 359	ఓటరు సీరియల్ నంబరు: 790
ఎపిక్ నంబరు: ఐఏఎక్స్ 3047644	ఎపిక్ నంబరు: ఏవైఎం 1770586
భర్త : జ్ఞానశేఖర్	భర్త : జ్ఞాన శేఖర్
ఇంటి నంబరు: 3-571	ఇంటి నంబరు: 6-16-ఎస్4-274
చిన్నగొట్టిగల్లు ఫాతిమా నగర్	**తిరుపతి అర్బన్ శ్రీ సాయికృష్ణ రెసిడెన్సీ ఏరియా**
పోలింగ్ కేంద్రం నంబరు: 43	పోలింగ్ కేంద్రం: నంబరు 87
ఓటరు: ముబారక్ రాణిపేట (28)	ఓటరు: రాణిపేట ముబారక్ (28)
ఓటరు సీరియల్ నంబరు: 519	ఓటరు సీరియల్ నంబరు: 826
ఎపిక్ నంబరు: ఐఏఎక్స్ 1717289	ఎపిక్ నంబరు: ఏవైఎం 3133196
తండ్రి: అల్లాబక్ష్ రాణిపేట	తండ్రి :అల్లాబక్ష్
ఇంటి నంబరు: 1-14	ఇంటి నంబరు: 13-30-ఎస్12-836 సెకండ్ ఫ్లోర్

చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పీఏకి రెండు ఓట్లు

తుడా ఛైర్మన్, చంద్రగిరి వైసీపీ ఇన్‌ఛార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి పీఏగా వ్యవహరిస్తున్న సతీష్ అనే వ్యక్తి పేరు కూడా ఇటు చంద్రగిరిలోనూ,అటు తిరుపతిలోనూ నమోదై ఉండడం విశేషం. తిరుపతి రూరల్ మండలం అవిలాల నుంచీ చంద్రగిరి ఓటరుగా, ముత్యాలరెడ్డిపల్లిలోని దుర్గా నగర్ నుంచీ తిరుపతి ఓటరుగా వేర్వేరు ఎపిక్ నంబర్లతో నమోదై ఉంది.

చంద్రగిరిలో ఇలా...

తిరుపతి రూరల్ మండలం అవిలాల
పోలింగ్ కేంద్రం నంబరు : 244
పేరు: సతీష్ అర (34)
ఓటరు సీరియల్ నంబరు: 927
ఎపిక్ నంబరు: ఐఏఎక్స్ 3424025
తండ్రి: సుబ్రమణ్యం
ఇంటి నంబరు: 301

తిరుపతిలో ఇలా...

తిరుపతి అర్బన్ ముత్యాలరెడ్డిపల్లి (దుర్గానగర్)
పోలింగ్ కేంద్రం నంబరు: 240
పేరు: సతీష్.ఆర్ (34)
ఓటరు సీరియల్ నంబరు: 623
ఎపిక్ నంబరు: ఏవైఎం 0458042
తండ్రి: సుబ్రమణ్యం. ఆర్
ఇంటి నంబరు: 23-1-61

బీఎల్‌వోకూ రెండు ఓట్లు

సాధారణ ఓటర్ల పేర్లు ఒకటి రెండు చోట్ల ఇలా డబుల్ ఎంట్రీలుగా ఉంటే పొరపాటు అనుకోవచ్చు. ఇటువంటి పొరపాట్లు గుర్తించి సరిదిద్దాల్సిన బూత్ లెవల్ ఆఫీసర్ పేరుతోనే రెండు ఓట్లు ఉంటే.. ఏమనాలి? ఈ అధికారి మీద ఎటువంటి చర్య తీసుకోవాలి? తిరుపతి రూరల్ మండలం అవిలాలలో 243వ నంబరు పోలింగ్ కేంద్రంలో ఎం.సురేఖ అని, అదే పంచాయతీలోని 245వ నంబరు పోలింగ్ కేంద్రంలో ముత్తిరెడ్డిగారి సురేఖ అనీ రెండు చోట్ల వేర్వేరు ఎపిక్ నంబర్లతో ఓటరుగా నమోదయ్యారు. వయసు, భర్త పేరు, ఇంటి నంబరు తదితర వివరాలన్నీ రెండు జాబితాల్లో కూడా ఒకేలా వున్నాయి.ఈమె గాంధీపురం పంచాయతీ కార్యాలయంలో పనిచేస్తోంది.

243వ పోలింగ్ స్టేషన్‌లో ఇలా...

తిరుపతి రూరల్ మండలం అవిలాల
పోలింగ్ కేంద్రం నంబరు: 243
పేరు: ఎం. సురేఖ (41)
ఓటరు సీరియల్ నంబరు :419
ఎపిక్ నంబరు: ఐఏఎక్స్ 0924019
భర్త :విజయభాస్కర్‌రెడ్డి
ఇంటి నంబరు: 8-25-9

245వ పోలింగ్ స్టేషన్‌లో ఇలా...

తిరుపతి రూరల్ మండలం అవిలాల
పోలింగ్ కేంద్రం నంబరు: 245
పేరు: ముత్తిరెడ్డిగారి సురేఖ (41)
ఓటరు సీరియల్ నంబరు: 636
ఎపిక్ నంబరు: ఐఏఎక్స్ 3411303
భర్త : విజయభాస్కర్‌రెడ్డి
ఇంటి నంబరు: 8-25-9

బదిలీలలు

తిరుపతి అర్బన్‌కు తహసీల్దార్‌ను రానీయకుండా రాజకీయ ఒత్తిళ్లు

డీటీకే పూర్తి బాధ్యతలు కట్టబెట్టే వ్యూహం

తిరుపతికి నియమించిన నాగేశ్వరరావు రేణిగుంటకు మార్పు

తిరుపతి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : తిరుపతి అర్బన్ తహసీల్దార్‌గా పనిచేసేందుకు భయపడుతుండడం అటుంచితే, బాధ్యతలు తీసుకోనివ్వకుండా కూడా భయపెడుతున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఎన్నికల బదిలీల్లో భాగంగా ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన వెంకటరమణను కడప అర్బన్‌కు బదిలీ చేసి, కడప జిల్లా యర్రగుంట్ల తహసీల్దార్ నాగేశ్వరరావును ఇక్కడికి బదిలీ చేశారు. అయితే ఆయన బాధ్యతలు తీసుకునేందుకు వచ్చే క్రమంలో రాజకీయ ఒత్తిళ్లు వచ్చినట్టు తెలుస్తోంది. దీంతో ఆయన రేణిగుంట తహసీల్దార్‌గా గురువారం బాధ్యతలు స్వీకరించాల్సివచ్చింది. తిరుపతి అర్బన్‌లో డీటీగా ఉన్న అశోక్ రెడ్డి ప్రస్తుతం ఇన్‌చార్జి తహసీల్దార్‌గా ఉన్నారు. ఆయనకే పూర్తి బాధ్యతలు అప్పగించేందుకు అధికార పార్టీ నేతలు వ్యూహం పన్నుతున్నారన్న విమర్శలున్నాయి. పదేళ్లకు పైగా అర్బన్ కార్యాలయంలో పనిచేస్తున్న ఈయన వ్యవహారశైలిపై విపక్షాలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నాయి. తిరుపతి ఎంపీ ఉప ఎన్నికల్లో అవకతవకలు జరగడంలో ఆయన ప్రమేయం ఎక్కువగా ఉందని, అంతకు ముందు 2019 సార్వత్రిక ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ అవకతవకలపై కూడా ఆయనపై ఆరోపణలున్నాయని విపక్షాలు అంటున్నాయి. తిరుపతి ఉప ఎన్నికకు సంబంధించి ఈఆర్వోగా పనిచేసిన అప్పటి మున్సిపల్ కమిషనర్ గిరీష, ఏఈఆర్వోగా పనిచేసిన తహసీల్దార్ జయరాములు సస్పెండైన విషయం తెలిసిందే. ఈక్రమంలో జరిగిన ఎన్నికల బదిలీలలో నాగేశ్వరరావును తిరుపతి అర్బన్ మండలానికి బాధ్యతలు తీసుకోనివ్వకుండా అడ్డుకున్నారని తెలుస్తోంది.దీంతో కడప జిల్లానుంచి బదిలీపై రేణిగుంటకు కేటాయించిన నారాయణ రెడ్డిని తిరుపతి అర్బన్‌కు మార్చారు.అయితే ఆయనను కూడా అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నట్టు రెవెన్యూ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే అధికార పార్టీలోని ప్రధాన సామాజికవర్గానికి చెందిన వ్యక్తి కాబట్టి బాధ్యతలు తీసుకోవచ్చనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. ఎస్వీఆర్ట్స్ కాలేజీలోని స్ట్రాంగ్ రూమ్‌లు, ఈవీఎం యంత్రాల భద్రతకు సంబంధించిన వ్యవహారాలు చూసుకోవాల్సిన బాధ్యత తహసీల్దార్‌పైనే ఉంటుంది. తిరుపతి నియోజకవర్గానికి సంబంధించి ఈఆర్వోగా మున్సిపల్ కమిషనర్, ఏఈఆర్వోలుగా అర్బన్ తహసీల్దార్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్లు వ్యవహరిస్తారు. ఎన్నికల విధుల్లో మరో డిప్యూటీ తహసీల్దార్ ఉంటారు. ఆయనే ఏఈఆర్వోగా ఉంటే పారదర్శకంగా ఎన్నికలు ఎలా జరుగుతాయని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

పలువురు తహసీల్దార్లకు మళ్లీ బదిలీ

తిరుపతి(కలెక్టరేట్), ఫిబ్రవరి 8: జిల్లాకు కొంతమంది తహసీల్దార్లుగా బదిలీపై వచ్చారు. అయితే తెరవెనుక ఏం జరిగిందో తెలియదు కానీ రెండు రోజుల వ్యవధిలో పలువురి స్థానాలు మారిపోయాయి.తిరుపతి అర్బన్ తహసీల్దారుగా నియమించిన బడిన నాగేశ్వరరావును రేణిగుంటకు,రేణిగుంటకు కేటాయించిన ఎంపీఎస్ నారాయణరెడ్డిని తిరుపతికి, బీఎన్‌కండ్రిగ తహసీల్దారుగా ఉన్న బాలకిషన్‌ను ఎర్రావారిపాళేనికి బదిలీ చేస్తూ కలెక్టర్ లక్ష్మీశ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. తిరుపతి ఆర్డీవో కార్యాలయంలో ఏవోగా పనిచేస్తున్న సయ్యద్ నౌషద్ అహ్మద్ గూడూరు ఆర్డీవో కార్యాలయ ఏవోగా, అక్కడ పనిచేస్తున్న ఆదిశేషయ్య సూళ్లూరుపేట ఆర్డీవో కార్యాలయ ఏవోగా బదిలీ అయ్యారు. నాగలాపురం తహసీల్దారు ప్రసన్నకుమార్‌ను తిరుపతి ఆర్డీవో కార్యాలయ ఏవోగా నియమించారు. ఓజిలి తహసీల్దారు శివరామ సుబ్బయ్యను తొట్టంబేడుకు, గుంటూరు నుంచి వచ్చిన గోపాలకృష్ణన్‌ను సూళ్ళూరుపేటకు, అక్కడ పనిచేస్తున్న కల్యాణిని నాయుడుపేటకు తహసీల్దార్లుగా నియమించారు. నెల్లూరు నుంచి సయ్యద్ ఇక్బాల్ తడ తహసీల్దారుగా బదిలీ అయ్యారు.

యాత్రకు రండి బాబూ..రండి!

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 8: యాత్ర సినిమాను ఉచితంగా చూసేందుకు రండి బాబూ అంటూ అధికార పార్టీ నాయకులు జనం వెంట పడుతున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలో గురువారం పాత్రికేయులకు యాత్ర-2 సినిమా టికెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. రోజు మొత్తం ఆడిన నాలుగు ఆటల్లో వీలు పడినప్పుడు సినిమాను చూడవచ్చనే వెసులుబాటు కూడా కల్పించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డి ఇచ్చిన ఈ ఉచిత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సామాజిక మాధ్యమాల ద్వారా కోరడం చర్చనీయాంశంగా మారింది. ఇదే తరహాలో వైసీపీ కార్యకర్తలు ఉచితంగా సినిమాను వీక్షించేందుకు రావాలంటూ తెలిసిన వారి వెంట పడుతున్నట్టు సమాచారం.

కుష్టు రోగులనూ వదల్లేదు!

- లెప్రసీ ఆస్పత్రి వెనుక ఓ ఇంటిలో 33 దొంగ ఓట్లు
- వారంతా ఆస్పత్రిలో చికిత్సకోసం వచ్చినవారే
- ఆ ఓట్లతో సంబంధంలేదన్న ఇంటి యజమాని






లెప్రసీ ఆస్పత్రి వెనుక ఇంటిలో దొంగ ఓట్లను పరిశీలిస్తున్న టీడీపీ నేతలు

తిరుపతి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): తిరుపతిలో దొంగ ఓట్ల అరాచక పర్వం రోతపుట్టిస్తోంది. చికిత్స కోసం బయటి ప్రాంతాల నుంచి వచ్చే కుష్టు రోగులను కూడా ఓటర్లుగా నమోదు చేసేస్తున్నారు. 49వ డివిజన్లోని లెప్రసీ ఆస్పత్రి వెనుక 22-8-1 డోరు నెంబరులో 33 దొంగ ఓట్లు బయటపడడంతో గురువారం టీడీపీ నేతలు ఆ ఇంటికి వెళ్లి ఆరాతీశారు. వారంతా పక్కనే ఉన్న లెప్రసీ ఆస్పత్రికి చికిత్స కోసం వచ్చే రోగులని తెలియడంతో నిర్ఘాంతపోయారు. ఇంటి యజమాని రవికుమార్‌తో మాట్లాడారు. తమ ఇంటి నెంబరుతోనే వందకు పైగా దొంగ ఓట్లున్నట్టు గత ఏడాది గుర్తించామని, వాటితో తమకు సంబంధం లేదని పలుమార్లు బీఎల్వోలకు ఫిర్యాదుచేస్తే 33కు తగ్గించారన్నారు. నిజానికి తమ ఇంటిలో ఉండేది కేవలం నాలుగు ఓట్లు మాత్రమేనని చెప్పారు. దీనిపై మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ మాట్లాడుతూ ఐఏఎస్ అధికారులు సస్పెండయినా తిరుపతిలో దొంగ ఓట్ల ప్రక్షాళన జరగడం లేదని మండిపడ్డారు. ఎక్కడెక్కడినుంచో వైద్యం కోసం వచ్చే లెప్రసీ రోగులను, నైట్ షెల్టర్లో ఉండేవారిని ఓటర్లుగా చేర్చేశారన్నారు. తిరుపతిలో న్యాయబద్ధంగా గెలవలేమని తెలుసుకున్న వైసీపీ నాయకులు ఇంతటి రోత పనులకు దిగుతున్నారన్నారు. ఇలాంటి ఓటరు జాబితాతో ఎన్నికలకు ఏవిధంగా వెళ్లాలని ప్రశ్నించారు. దీనిపై ఈసీ, ఈఆర్వోలకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తామన్నారు.అనంతరం జీవకోనలో వైసీపీ సేవాదళ్ రీజనల్ కోఆర్డినేటర్ తలారి రాజేంద్ర ఇంటికి వెళ్లారు. ఆ ఇంటి నెంబరు పక్కన ఏ, బీ, సీ అని చేర్చి ఏకంగా 38 ఓట్లను చేర్చారని బుధవారం ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. టీడీపీ నేతలు ఆ ఇంటికి వెళ్లి 38 ఓట్లు ఎలా వచ్చాయని ఆరా తీశారు.లక్ష్మీపురం ప్రాంతానికి చెందిన 3వ డివిజన్ కార్పొరేటర్ గణేష్ కుమార్ ఓటు కూడా ఇదే డోర్ నెంబరులో ఉండడమేంటని ప్రశ్నించారు.అలాగే కొర్లగుంటలో వైసీపీ కార్యకర్తకు చెందిన సింగిల్ బెడ్‌రూం ఇంట్లో 32 ఓట్లున్నాయని గుర్తించామన్నారు. రోజూ దొంగ ఓట్ల గురించి మీడియలో కథనాలు వస్తున్నాయని, విపక్షాలు క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలిస్తున్నప్పటికీ అధికారుల్లో చలనం లేకపోవడం బాధాకరమన్నారు.కొత్తగా వచ్చిన అధికారులైనా వీటిపై దృష్టిపెట్టాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు నరసింహ యాదవ్, ఆర్సీ మునికృష్ణ, కంకణాల రజనీకాంత్ నాయుడు, కొట్టే హేమంత్ రాయల్,శ్రీధర్ వర్మ, బుల్లెట్ రమణ, మహేష్ యాదవ్, కుమారమ్మ, మునిశేఖర్ రాయల్, విశ్వనాథం, నాగరాజు నాయుడు, శ్రీనివాస్ యాదవ్, ఈశ్వర్, లక్ష్మి, వెంకీ, ప్రశాంత్, తిరుమల నాయుడు, మురళి, లలిత తదితరులు పాల్గొన్నారు.

తిరుమల ఓటర్ల జాబితాలో మృతులు!

తిరుమల, ఫిబ్రవరి8(ఆంధ్రజ్యోతి): మరణించిన వారి ఓట్లు తిరుమల ఓటర్ల జాబితాలో కొనసాగుతూనే వున్నాయి.చనిపోయిన 69మంది ఓట్లను తొలగించనే లేదు. గతంలో 120 మృతుల ఓట్లతో పాటు, 29 డబుల్ ఎంట్రీలు ఉండడాన్ని గుర్తించి వాటిని తొలగించాలని టీడీపీ నేతలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ క్రమంలో బీఎల్వోలు తిరుమలకు చేరుకుని ఐదు బూత్‌లతోని ఓట్లను పరిశీలించి తప్పులను సరిచేశారు. తాజా ఓటరు జాబితాలో తిరుమలలో మొత్తం 5,339 మంది ఓటర్లున్నారు. అయితే ఒకటో బూత్‌లో 16మంది, రెండవ బూత్‌లో 11మంది, మూడవ బూత్‌లో 39మంది, ఐదవబూత్‌లో ముగ్గురు చొప్పున మొత్తం 69 మంది చనిపోయిన వారి ఓట్లు కొనసాగుతూనే వున్నాయి. వీటితో పాటు మూడు డబుల్ ఎంట్రీలు కూడా వున్నాయి. చనిపోయిన వారి కుటుంబ సభ్యుల నుంచి డెత్ సర్టిఫికెట్ తమకు అందకపోవడంతో వాటిని తొలగించలేకపోయామని అధికారులు చెబుతున్నారని టీడీపీ అధ్యక్షుడు రాజుయాదవ్ తెలిపారు.



17న జీఎస్ఎల్వీ-ఎఫ్ 14 రాకెట్ ప్రయోగం

ఉపగ్రహ అనుసంధాన పనులు పూర్తి

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 8: ఇస్రో మరో కీలక ప్రయోగానికి సన్నద్ధమైంది. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి ఈ నెల 17న సాయంత్రం 5.30 గంటలకు జీఎస్ఎల్వీ-ఎఫ్ 14 రాకెట్‌ను ప్రయోగించనుంది. ఈ రాకెట్ ద్వారా ఇన్‌శాట్-త్రీడీఎస్ ఉపగ్రహాన్ని రోదసీలోకి పంపనున్నారు. షార్‌లోని రెండో ప్రయోగ వేదిక సమీపంలోని వెహికల్ అసెంబ్లింగ్ బిల్డింగ్‌లో ఇప్పటికే రెండు దశల రాకెట్ అనుసంధాన పనులు పూర్తయ్యాయి. గురువారం వ్యాబ్‌లో రాకెట్ శిఖర భాగాన ఉపగ్రహ అనుసంధానం చేపట్టి శాటిలైట్ చుట్టూ హీట్‌షీల్డ్ (ఉష్ణకవచం) అమర్చే ప్రక్రియను పూర్తి చేశారు.తుది పరీక్షలు నిర్వహించిన తరువాత రాకెట్‌ను ప్రయోగ వేదికకు తరలిస్తారు.

ఇన్‌శాట్-త్రీడీఎస్ ఉపగ్రహం చుట్టూ అమర్చిన హీట్‌షీల్డ్

ఎండ మండుతోంది !

చిత్తూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 8: చిత్తూరు జిల్లాలో అప్పుడే ఎండలు మండుతున్నాయి. చిత్తూరులో నమోదవుతున్న పగటి ఉష్ణోగ్రతతో నగరవాసులు భయపడిపోతున్నారు. మార్చినెల రాక ముందే ఎండలు ఇంత తీవ్రంగా ఉంటే.. ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితులు ఎలా ఉంటాయోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో మధ్యాహ్నంవేళ వేడిగాలుల తీవ్రత క్రమంగా పెరుగుతోంది. దీతో విద్యుత్ వినియోగమూ పెరుగుతోంది. చిత్తూరులో బుధవారం పగటి ఉష్ణోగ్రత 34.18 డిగ్రీలు, గురువారం 34.19 డిగ్రీలు నమోదయ్యాయి.

బడ్జెట్ అంతా అంకెల గారడీనే: టీడీపీ

గూడూరు, ఫిబ్రవరి 8: రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ అంతా అంకెల గారడీనే అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్‌కుమార్ అన్నారు. గురువారం టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పన్నుల బాదుడు తప్ప బడ్జెట్‌లో కొత్త అంశాలు ఏమీ లేవన్నారు. పైగా రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా సీఎం జగన్ మార్చేశారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వానికి రానున్న ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పి టీడీపీని గెలిపించాలన్నారు. బిల్లు చెంచు రామయ్య, ఇశ్రాయిల్ కుమార్, నరసింహులు, శ్రీనివాసులు, సద్దాం, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

పన్నుల భారం: నెలవల

నాయుడుపేట టౌన్, ఫిబ్రవరి 8: వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పన్నుల భారం తప్ప కొత్తగా తెచ్చిన అంశాలు లేవని సూళ్లూరుపేట టీడీపీ ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యం విమర్శించారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. అప్పులు చేశారు కానీ, అభివృద్ధి కానరావడం లేదన్నారు. ప్రభుత్వ అసమర్థత, అవివేకం వల్ల రాష్ట్రంలోని అధికారులు న్యాయస్థానాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. టీడీపీ నాయకులు గూడూరు సుధీర్‌రెడ్డి, అవధానం సుధీర్, ముసులూరు శ్రీనివాసులు, ప్రసాద్‌రాజు, బల్లి ముత్యాలయ్య, వెంకటేశ్వర్లు, నాగేంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న నెలవల సుబ్రహ్మణ్యం

మై ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎన్

గూడూరు, ఫిబ్రవరి 8: పట్టణంలోని ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో గురువారం టీడీపీ ఆధ్వర్యంలో మై ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ.. టీడీపీకే ఓటు ఎందుకు వేయాలో విద్యార్థులకు వివరించడం జరిగిందన్నారు. చంద్రబాబు ఐటీ రంగాన్ని అభివృద్ధి చేయడంతో ఎంతోమంది విద్యార్థులు ఉన్నత ఉద్యోగావకాశాలు పొంది, ఉన్నత స్థానాల్లో ఉన్నారని చెప్పారు. యువతను అన్ని రంగాల్లో ప్రోత్సహించేది టీడీపీయే అన్నారు. మట్టం శ్రావణి, గుండాల లీలావతి, ప్రణీత్, దయాకర్, సునీల్, సందీప్, జీవన్, వెంకటసాయి, వెంకటేష్, కళ్యాణ్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న టీడీపీ నేతలు

'టికెట్ల కేటాయింపుల్లో బీసీలకు ప్రాధాన్యమివ్వాలి'



మీడియాతో మాట్లాడుతున్న బీసీ నాయకులు

వెంకటగిరి, ఫిబ్రవరి 8: ఉమ్మడి నెల్లూరు జిల్లాలో, కొత్తగా ఏర్పడిన తిరుపతి జిల్లాలో ప్రధాన పార్టీలన్నీ టికెట్ల కేటాయింపుల్లో బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలని బీసీ వెల్ఫేర్ జేఏసీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు బొమ్మి నాగకిషోర్ యాదవ్ కోరారు. గురువారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో మీడియాతో మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో బీసీలపై ఎనలేని అభిమానం చూపిస్తారే తప్ప చట్టసభల్లో అవకాశం మాత్రం అగ్రకులాలకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా, తిరుపతి జిల్లాలో కనీసం ఒక్క సీటైనా బీసీలకు కేటాయించలేదని వాపోయారు. వెంకటగిరి నుంచి బీసీ అభ్యర్థికి అవకాశం కల్పించాలని కోరారు. బీసీ నాయకులు సామా గోపాల్, బెల్లంకొండ చిన్నయ్య, మధుసూదన్, రామచంద్రయ్య, గూడూరు వెంకటేశ్వర్లు, భాస్కర్ గౌడ్, సిసింద్రి యాదవ్, గరిట చెంచయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

యువతను మోసం చేసిన వైసీపీ



స్థానికులతో మాట్లాడుతున్న సంధ్యారాణి

గూడూరు, ఫిబ్రవరి 8: జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని యువతను వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ సతీమణి సంధ్యారాణి అన్నారు. గురువారం సాధుపేటలో బాబుషూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటి ప్రచారం నిర్వహించారు. ఉపాధి అవకాశాలు రావాలంటే చంద్రబాబు సీఎం కావాలన్నారు. నరసింహులునాయుడు, చంద్రమౌళి, మోహన్, శ్రీధర్, రమేష్, రత్నం, బిల్లు చెంచు రామయ్య, రవీంద్రరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, గాయం రమణయ్య, అమరయ్య, గురవయ్య, గుండాల లీలావతి, కల్పన సుధా, వెంకటసాయి తదితరులు పాల్గొన్నారు.

యల్లసిరిలో భవిష్యత్తుకు గ్యారెంటీ



చిట్టమూరు, ఫిబ్రవరి 8: యల్లసిరి గ్రామంలో గురువారం భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు నిర్వహించారు. పాశం సునీల్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, చంద్రబాబును సీఎం చేసుకోవాలని కోరారు. టీడీపీ కన్వీనర్ గణపర్తి కిషోర్‌నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యకమంలో నాయకులు కాపులూరు చెంచురామయ్య ఆచారి, నల్లారెడ్డి రాజేష్‌రెడ్డి, గుంపర్ల చిన్నారావు, కల్లూరు మణి, నాగూరయ్య, వెంకటరమణయ్య, మురళీధర్, దేవుడు, శివారెడ్డి, శ్రావణ్, అంకయ్య, కుమార్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ఏటీఎం కార్డు మార్చేసి రూ.1.05 లక్షలు కొట్టేశాడు!

నాయుడుపేట టౌన్, ఫిబ్రవరి 8: ఏటీఎం కార్డు మార్చేసి రూ.1.05లక్షలు చోరీ చేసిన సంఘటన గురువారం వెలుగుచూసింది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు.. పెళ్లకూరు మండలం చెంబడిపాళెం గ్రామానికి చెందిన సురేష్ ఈనెల ఆరో తేదీన నాయుడుపేట ఆర్టీసీ బస్టాండు సమీపంలోని ఏటీఎం వద్దకెళ్లాడు. తన వద్ద ఉన్న ఏటీఎం కార్డు ద్వారా నగదు తీసుకోవడానికి ప్రయత్నించాడు. నగదు రాకపోవడంతో ఏటీఎం నుంచి బయటకు వస్తున్నాడు. ఇంతలో వెనుక ఉన్న ఓ వ్యక్తి తాను నగదును డ్రా చేయిస్తానని చెప్పి, కార్డును తీసుకున్నాడు. డ్రా చేస్తున్నట్లు నమ్మించి వేరే ఏటీఎంకార్డును సురేష్‌కిచ్చాడు. అప్పటికే పిన్ నెంబరు తెలుసుకోవడంతో సురేష్ బ్యాంకు ఖాతా నుంచి పలు దఫాలుగా రూ.1.05లక్షలను డ్రా చేసేశాడు. మరోవైపు తన ఖాతాలో డబ్బులున్నా ఏటీఎం నుంచి నగదు రావడం లేదంటూ బాధితుడు బ్యాంకుకు వెళ్లి వివరాలు ఆరా తీశాడు. దాంతో నగదు డ్రా చేసిన విషయం బయటపడింది. దాంతో లబోదిబోమంటూ నాయుడుపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చర్యలు



కరుణ్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సిబ్బంది

గూడూరు, ఫిబ్రవరి 8: మండల పరిధిలో ప్రశాంతవాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు చేపడతానని తహసీల్దారు కరుణ్‌కుమార్ అన్నారు. గురువారం తహసీల్దారు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన ఆయనకు సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈయన పల్నాడుజిల్లా దాచేపల్లి నుంచి బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించాక బీఎల్వోలతో సమావేశం నిర్వహించారు. సిబ్బంది శివకుమార్, రాధాకృష్ణ, వెంకటేశ్వర్లురాజు, హనుమంతయ్య, పుల్లయ్య, చెంచయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ఇక్కడ తహసీల్దారుగా ఉన్న లీలారాణి అన్నమయ్యజిల్లాకు బదిలీ అయిన విషయం తెలిసిందే.

జ్యుడీషియల్ ఇన్‌చార్జి మెజిస్ట్రేట్‌గా ప్రకృతి కుమార్



వెంకటగిరిటౌన్, ఫిబ్రవరి 8: వెంకటగిరి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్‌గా ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఇన్‌చార్జిగా ఏపీపీ ప్రకృతి కుమార్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. శుక్రవారం ఆయన బాధ్యతలు తీసుకోనున్నారని సమాచారం.

నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు జరగవు



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంవీఐ సునీల్

గూడూరు, ఫిబ్రవరి 8: వాహనదారులు నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరగవని ఎంవీఐ సునీల్ అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం ఎల్‌ఏపీ పాఠశాలలో ఆటోడ్రైవర్లకు, విద్యాసంస్థల వాహనాల డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. శివప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి



చిల్లకూరులో వాల్‌పోస్టర్లు విడుదల చేస్తున్న అంగన్వాడీ సిబ్బంది

చిల్లకూరు, ఫిబ్రవరి 8: బాల్య వివాహాలను అరికట్టడానికి అందరూ కృషి చేయాలని సీడీపీవో మెహబూబి అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో బాలవివాహాలపై అంగన్వాడీ సిబ్బందికి, మహిళా పోలీసులకు అవగాహన కల్పించి, వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. రేణుక, శివజ్యోతి, ఆదినారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

డక్కిలి: బాల్య వివాహాలపై అంగన్వాడీ కేంద్రలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సీడీపీవో షంషాద్ బేగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

12న బాలాయపల్లి మండల సమావేశం

బాలాయపల్లి, ఫిబ్రవరి 8: మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల 12వ తేదీన జరుగుతుందని ఎంపీడీవో అరుణ తెలిపారు. ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన వైఎస్సార్ క్రాంతి పథకం కార్యాలయ సమావేశ భవనంలో జరిగే ఈ సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ, అన్నిశాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

ద్విచక్ర వాహనం చోరీపై ఫిర్యాదు

నాయుడుపేట టౌన్, ఫిబ్రవరి 8: ఎన్ఎస్ఆర్ కాలనీలో ద్విచక్ర వాహనం చోరీపై పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశాడు. కాలనీలో నివాసం ఉంటున్న అయ్యప్ప జనవరి 20వ తేదీ రాత్రి ఇంటి ముందు పార్కు చేసిన ద్విచక్ర వాహనం ఉదయం చూసేసరికి కనిపించ లేదు. అప్పటినుంచి పలు ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

తడ తహసీల్దారుగా ఇక్బాల్

తడ, ఫిబ్రవరి 8: తహసీల్దారుగా సయ్యద్ ఇక్బాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరుజిల్లా వరికుంటపాడు తహసీల్దారుగా పనిచేసిన ఈయన సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడికొచ్చారు. ఇంతకుముందు పనిచేసిన తహసీల్దారు జయజయరావును గుంటూరుకు బదిలీ చేశారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

వెంకటగిరిటౌన్, ఫిబ్రవరి 8: వెంకటగిరి తహసీల్దారుగా సాంబశివరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పాపామాంబాపురం, కందనాల పాడు, పారవోలు, జంగాలపల్లి, సిద్ధవరం, అమ్మపాళెం పంచాయతీల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆర్ఐ, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

కోట: కొత్తపట్నం, సిద్ధవరం, ఉత్తమనెల్లూరు, కొక్కుపాడు, పుచ్చలపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను గురువారం తహసీల్దారు దేవరకొండ నాగరాజారావు తనిఖీ చేశారు. అలాగే చెందోడు, ఊనుగుంటపాళెం, రుద్రవరం గ్రామాల్లోని కేంద్రాలనూ పరిశీలించారు. ఆయనవెంట డిప్యూటీ తహసీల్దారు అల్లం మల్లికార్జున్‌రావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్ ఉన్నారు.

బాలాయపల్లి: పెరిమిడి, చిలమనూరు, ఊట్లపల్లి, మల్లెమాల, గాజులపల్లి, నిడిగల్లు పోలింగ్ కేంద్రాలను ఎస్ఐ మహబూబ్ సుభానీ గురువారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

బీఎల్వోలు బాధ్యతగా పనిచేయాలి


డక్కిలి, ఫిబ్రవరి 8: బీఎల్వోలు బాధ్యతాయుతంగా, నిష్పక్షపాతంగా పనిచేయాలని తహసీల్దార్ శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్వోలతో నిర్వహించిన సమావేశంలో ప్రసంగించారు. ఓటరు నమోదు, జాబితాలో తప్పులు దొర్లకుండా చూసుకోవాలని సూచించారు. సర్వేయర్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.


ఏకాగ్రతతో విద్యనభ్యసించాలి

నాయుడుపేట, ఫిబ్రవరి 8: ఏకాగ్రతతో విద్యనభ్యసించాలని మోటివేటర్ తన్నీరు శశికళ అన్నారు. ఎల్ఏ సాగరంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ వాయిస్ అనే ప్రోగ్రామ్‌లో భాగంగా టెన్త్ విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి, బహుమతులు ప్రదానం చేశారు.

చనిపోయినా.. ఊరొదిలి వెళ్లినా ఓటర్లే..!

- తహసీల్దారు దృష్టికి తీసుకెళ్లిన టీడీపీ నాయకులు





వాకాడు, ఫిబ్రవరి 8: మండలంలోని కొండాపురం పంచాయతీ బూత్ నెంబరు 254లో వలిపి రమణయ్య (ఓటరు ఐడీ నెంబరు జీఎల్‌డబ్ల్యూ 2693208) పదేళ్ల క్రిందట మృతి చెందారు. పేరు తొలగించాలని కుటుంబసభ్యులు, బీఎల్‌వోలకు ఫారం-7ను అందజేశారు. ఇప్పటికీ ఓటరు జాబితాలో ఓటుంది. అదే బూత్ నెంబరులోని 811 ఇంటి నెంబరులో బెల్లంకొండ రమణయ్య (ఓటరు ఐడీ జీఎల్‌డబ్ల్యూ 2688570) రెండేళ్లక్రిందట మృతి చెందారు. ఆయన పేరు కొత్తగా విడుదలైన ఓటరు జాబితాలో ఉంది. ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారినీ పట్టించుకోలేదు. కొండాపురం పంచాయతీ బూత్ నెంబరు 254లోని చల్లా రమణయ్య (ఓటరు ఐడీ జీఎల్‌డబ్ల్యూ 2688174) పదేళ్ల కిందటే ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పటికి ఆయన పేరు ఓటు జాబితాలో ఉంది. ఇలా పోలింగ్ బూత్ నెంబరు 254లో 57 మంది మృతిచెంది, ఇతర ప్రాంతాలకు వెళ్లినవారి ఫారం-7 ధ్రువపత్రాలను అధికారులకు అందజేసినప్పటికీ ఏ ఒక్కరిపేరు తొలగించలేదు. దీనివల్ల వైసీపీ నాయకులు దొంగ ఓట్లు వేసే అవకాశం ఉందంటూ తహసీల్దారు నరసింహరావు దృష్టికి గురువారం టీడీపీ నాయకుడు తుమ్మల మోహన్‌నాయుడు తీసుకెళ్లారు. ఆయనవెంట పార్టీ నేతలు మన్నెపల్లి వేణునాయుడు, గోపీనాయుడు తదితరులు ఉన్నారు.

నిమ్మ సాగులో తెగుళ్లపై అవగాహన



పెళ్లకూరు, ఫిబ్రవరి 8: నిమ్మ తోటల సాగులో తెగుళ్ల నివారణపై రైతులకు ఉద్యాన శాఖాధికారి శారద అవగాహన కల్పించి, పలు సూచనలిచ్చారు. గురువారం కానూరు పరిధిలోని నిమ్మతోటలను పరిశీలించారు. హార్టికల్చర్ అసిస్టెంట్ శ్రీరాములు, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లో మెరుగైన విద్య



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో జగదీష్ బాబు

డక్కిలి, ఫిబ్రవరి 8: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందించాలని ఎంఈవో జగదీష్ బాబు ఆదేశించారు. గురువారం కంతలవారిపల్లి, లింగసముద్రం ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



స్థానికుడితో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

గూడూరు, ఫిబ్రవరి 8: కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ సీనియర్ నాయకుడు పరిమల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పట్టణంలోని టవర్‌క్లాక్ సెంటర్, రైతుబజారు, కూరగాయల మార్కెట్ తదితర ప్రాంతాల్లో ఈ మేరకు కరపత్రాలను పంపిణీ చేశారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ ముస్లిం మైనార్టీ జిల్లా కార్యదర్శిగా జిలానీ

నాయుడుపేట, ఫిబ్రవరి 8: నాయుడుపేటకు చెందిన షేక్ జిలానీ బాషాను వైసీపీ ముస్లిం మైనార్టీ జిల్లా కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు షేక్ మహ్మద్ రసూల్ గురువారం నియామకపత్రాన్ని అందజేశారు.

రహదారిపై ప్రమాదకరంగా చెట్టు



వాకాడు, ఫిబ్రవరి 8: వాకాడు నుంచి దుగరాజపట్నం మీదుగా మల్లాం వెళ్లే రహదారిపై దుగరాజపట్నం సమీపంలో ఇటీవల కురిసిన వర్షాలకు ఓ చెట్టు రోడ్డుపైకి వాలిపోయింది. వర్షాలొచ్చి 75 రోజులు కావస్తున్నా రహదారిపై అడ్డుగా ఉన్న చెట్టును తొలగించలేదు. ప్రస్తుతం ఈ చెట్టు ప్రమాదకరంగా మారిందని, ఇకనైనా దీన్ని తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

బీజేవైఎం పట్టణాధ్యక్షుడిగా శివశంకర్

గూడూరు, ఫిబ్రవరి 8: బీజేవైఎం పట్టణాధ్యక్షుడిగా శివశంకర్‌ను నియమించినట్లు బీజేపీ పట్టణాధ్యక్షుడు ఆరికట్ల బాలకృష్ణమనాయుడు గురువారం తెలిపారు. బీజేవైఎం బలోపేతానికి తనవంతు కృషిచేస్తానని శివశంకర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి

చిల్లకూరు, ఫిబ్రవరి 8: విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకుని కష్టపడి చదవాలని రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ రాజనేని శ్రీనివాసులునాయుడు అన్నారు. గురువారం పారిచెర్లవారిపాళెం జడ్పీ ఉన్నత పాఠశాలలో తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోరుముద్ద కార్యక్రమాన్ని నిర్వహించి, అల్పాహారాన్ని అందజేశారు. పిచ్చయ్యనాయుడు, రామయ్యనాయుడు, డిప్యూటీఈవో శివప్రకాష్‌రెడ్డి, ఎంఈవో రఫూఫ్, హెచ్ఎం సుధాకర్, మాధవయ్య తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలోకి 'ఆదిశంకర' విద్యాసంస్థల చైర్మన్

కందుకూరు, ఫిబ్రవరి 8: గూడూరులోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ వి.పెంచలయ్య వైసీపీలో చేరారు. తన ఇద్దరు కుమార్తెలు అరవింద, డాక్టర్ ఐశ్వర్యలతో కలిసి గురువారం సీఎం జగన్‌ను కలిశారు. జగన్ ఆ వెంటనే కందుకూరు ఎమ్మెల్యే మహీధరరెడ్డిని పిలిపించుకుని వారిని పరిచయం చేశారు. 'అన్నా.. మీకు గతంలో చెప్పాను కదా అభ్యర్థి ఫైనలయ్యే ముందు మీకు మరలా చెబుతానని.. పెంచలయ్య ఇద్దరు కుమార్తెలలో ఒకరిని కందుకూరు అభ్యర్థిగా పోటీకి పెట్టాలని నిర్ణయించా.. గెలిపించుకుని వచ్చే బాధ్యత తీసుకోండి. మీ భవిష్యత్తు నేను చూసుకుంటా'నని చెప్పినట్లు తెలిసింది. దీంతో మహీధరరెడ్డి ఎవరైనా తనకు ఓకే అని వ్యాఖ్యానించినట్లు తెలిసింది.



కుష్ఠువ్యాధి నివారణపై అవగాహన

వాకాడు, ఫిబ్రవరి 8: చిన్నతోట గ్రామంలో కుష్ఠువ్యాధి నివారణపై గురువారం అడిషనల్ డీఎంహెచ్‌వో అరుణసులోచనదేవి.. అవగాహన సదస్సు నిర్వహించారు. శరీరంపై స్పర్శ లేఏని మచ్చలుంటే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. అనంతరం నిడిగుర్తి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, చిట్టమూరు మండలంలోని మల్లాం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను పరిశీలించారు. వైద్యులు దీప్తి, రామకృష్ణ, శ్రీనివాసులు, మదన్‌మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.


మసీదులు, ఈద్గాల అభివృద్ధికి ప్రణాళికలు



సమావేశంలో ప్రసంగిస్తున్న ఆలీ

కోట, ఫిబ్రవరి 8: మసీదులు, ఈద్గాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ ఆలీ కోరారు. శ్యామసుందరపురంలోని మదీనా మసీదులో గురువారం జరిగిన గూడూరు నియోజకవర్గస్థాయి ముత్తవల్లుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ముత్తవల్లుల కమిటీ నియోజకవర్గ అధ్యక్షుడు మోబిన్‌బాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి 82 మసీదుల ముత్తవలు హాజరయ్యారు. నిరుపేద ముస్లింల కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. కమిటీ ఉపాధ్యక్షుడు రహీమ్, కార్యదర్శి అమీర్, జిలానీ, మస్తాన్‌బాషా, రియాజ్, హిదాయతుల్లా, నజీర్, అమీరుద్దీన్, ఇలియాజ్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్యలో స్పోర్ట్స్ మీట్



కోట, ఫిబ్రవరి 8: కోటలోని శ్రీచైతన్య పాఠశాలలో గురువారం స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ వెంకటసుధీర్, జోనల్ ఫిజికల్ డైరెక్టర్ ఠాగూర్‌లు క్రీడా జ్యోతిని వెలిగించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఇన్‌చార్జిలు హరిత, వంజివాక వినీల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వరిలో తెగుళ్లపై అప్రమత్తంగా ఉండాలి

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 8: వరిపంటకు సోకే తెగుళ్లపై రైతులు అప్రమత్తంగా ఉండాలంటూ వ్యవసాయాధికారులు తెలిపారు. గురువారం వెలగలపొన్నూరు గ్రామ పొలాలను రైతులతో కలిసి వ్యవసాయ సంచాలకులు అనిత, ఏవో కవిత పరిశీలించారు.

రోడ్డుపై కూలిన టెలిఫోన్ స్తంభం



సూళ్లూరుపేట, ఫిబ్రవరి 8:పట్టణంలోని జీఎన్‌టీ రోడ్డు నుంచి రైల్వే స్టేషన్‌కు వెళ్లే మార్గంలో తపాలా కార్యాలయంవద్ద గురువారం ఓ టెలిఫోన్ స్తంభం నేలకూలింది. ఎప్పుడూ జనసంచారం, వాహనాలు తిరిగే ఈరోడ్డులో స్తంభంపడిన సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదంతప్పింది. స్తంభం కిందిభాగం తుప్పు పట్టడంతో విరిగిపడింది.

రెండు ఎక్స్‌కవేటర్ల సీజ్

చిల్లకూరు, ఫిబ్రవరి 8: రెండు ఎక్స్‌కవేటర్లను గురువారం విజిలెన్స్, మైనింగ్ అధికారులు సీజ్ చేశారు. మైనింగ్ విజిలెన్స్ అధికారి బాలాజీ నాయక్ మాట్లాడుతూ.. ఎటాంటి అనుమతులు లేకుండా స్థానిక పోలీస్‌స్టేషన్ వెనుకఉన్నలేఅవుట్‌కు అక్రమంగా గ్రావెల్ తరలించి, చదును చేస్తుండగా, రెండు ఎక్స్‌కవేటర్లను సీజ్ చేశామన్నారు. అనుమతుల్లేకుండా గ్రావెల్ రవాణా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ వాహనాలను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అప్పగించామని తెలిపారు.

టీటీడీ ఉద్యోగుల ఇళ్లపట్టాలకు పల్లంలో భూసేకరణ

ఏర్పేడు, ఫిబ్రవరి 8: టీటీడీ ఉద్యోగులకు ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకోసం ఏర్పేడు మండలం పల్లం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 390 నుంచి 470 వరకు సుమారు 400 ఎకరాలను సేకరిస్తున్నారు. ఏర్పేడు తహసీల్దారు ఉదయ్ భాస్కర్‌రాజు గురువారం సాయంత్రం మండల సర్వేయర్ ప్రసాద్ ఆధ్వర్యంలో సర్వే పనులు యుద్ధప్రతిపాదికన చేపట్టారు. పల్లం రెవెన్యూ పరిధిలో పల్లం దళితవాడ, పల్లంపేట దళితవాడ, పల్లంపేట గిరిజన కాలనీ, గొల్లపల్లి గిరిజనకాలనీలో 320మంది రైతులకు భూములు ఉన్నాయి. 20 ఏళ్ల కిందట దళితులు, గిరిజనులకు అప్పటి ప్రభుత్వం ఒక కుటుంబానికి ఒకటిన్నర ఎకరా చొప్పున భూమిని పంపిణీ చేసింది. అప్పటి నుంచి రైతులు ఆ భూములను సాగు చేసుకుంటున్నారు. వర్షాధార పంటలను పండించుకుంటున్నారు. ప్రస్తుతం ఈ భూముల్లో మినుము సాగులో ఉంది. ఇప్పటికే 200మంది రైతులకు భూములు తీసుకుంటున్నట్లు రెవెన్యూశాఖ తరపున నోటీసులిచ్చారు. మిగిలినవారికి కూడా రెండు, మూడ్రోజుల్లో నోటీసులు అందించనుంది. ఎకరాకు రూ.20లక్షల వరకు రైతులకు నష్ట పరిహారం అందించనున్నట్లు తెలుస్తోంది.

ఆటో ఢీకొని మహిళకు తీవ్రగాయాలు



బోల్తా పడిన ఆటో

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 8: ఆటో ఢీకొని ఓ మహిళకు తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఎన్పీ కండ్రిగకు చెందిన లత తన బంధువు వెంకటసుబ్బయ్యతో కలిసి గురువారం ద్విచక్ర వాహనంపై వెళుతున్నారు. సూళ్లూరుపేట ఆర్టీసీ డిపో వద్దకొచ్చేసరికి వెనుక నుంచి వేగంగా వస్తున్న ఆటో వీరి వాహనాన్ని ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో లత తలకు తీవ్రగాయాలవడంతో సూళ్లూరుపేటలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం చెన్నైకి తీసుకెళ్లారు. బోల్తాపడ్డ ఆటోలో డ్రైవర్ ఒక్కడే ఉన్నా.. సురక్షితంగా బయటపడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మైనింగ్ అధికారుల విస్తృత దాడులు

ఆంధ్రజ్యోతి వరుస కథనాలతో కదలిక ● రెండ్రోజుల్లో 11 టిప్పర్ల స్వాధీనం

పెళ్లకూరు, ఫిబ్రవరి 8: మండలంలో విచ్చలవిడిగా సాగుతున్న గ్రావెల్ అక్రమ రవాణాపై మైనింగ్ అధికారులు విస్తృతంగా దాడులు చేస్తున్నారు. ఇటీవల ఆంధ్రజ్యోతిలో ఇసుక, గ్రావెల్, మట్టి అక్రమ రవాణాపై ప్రచురితమైన వరుస కథనాలతో అధికారులు స్పందించారు. బుధవారం సాయంత్రం శిరసనంబేడు నుంచి గ్రావెల్ తరలిస్తున్న ఆరు టిప్పర్లను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు అప్పజెప్పిన విషయం తెలిసిందే. గురువారం సాయంత్రం మరోసారి రోసనూరులో దాడులు నిర్వహించి గ్రావెల్ తరలిస్తున్న ఐదు టిప్పర్లను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

జోరుగా ఇసుక అక్రమ రవాణా

అడ్డుకోవాలంటున్న స్థానికులు

చిల్లకూరు సమీపంలోని స్వర్ణముఖినది నుంచి ఎక్స్‌కవేటర్‌తో ఇసుకను ట్రాక్టర్లలో నింపి అక్రమంగా తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీన్ని అధికారులు అడ్డుకోవాలని కోరుతున్నారు.